# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*





పాఠకులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు

[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

JANUARY 1989

ADDRESS CORRECTION REQUESTED

# We May Not Be Legendary Yet . . .
# But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone
will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

## WORLD CLASS APPLIANCE BUYING

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

Specializing in transfer of residence.

మీ అభిరుచికి సరిపడే ఎలక్ట్రానిక్స్ వస్తువులకై
సరసమైన సంతృప్తికరమైన ధరలకై
శ్రీ నరసయ్య (బాబు) ను సంప్రదించండి.

బిరజా తన కూతురి ఏభై ఆరవ పెండ్లి చూపులను యధాప్రకారం జరపడానికి సర్వ సామగ్రి సమకూర్చాదు. ఇవేం కొత్త కాదు కాబట్టి - పెండ్లి చూపులంటే అదిరి చెదిరి పోవడం బ్రహ్మ భూమిలోకి దించుకోవడం చేయకుండా నిబ్బరంగా వుంది అంబుజవల్లి.

ఉలవపాదు మంచి వచ్చిన సంబంధం అది.

మెక్కి పోవడానికి వచ్చాడో - మెళ్ళో తాళికట్ట డానికికొచ్చాడో కాని పెళ్ళి కూతుర్ని మాత్రం శల్య పరీక్ష మొదలెట్టాడు పెండ్లికొడుకు భగవంత రావు. ఇది ఎరిగి చికాగ్గా మొహం పెట్టింది అంబుజవల్లి.

ఖానా పీనా లైనాయి

మంచులో తేలిన మల్లెపూవు లాంటి అంబుజ వల్లికి యింత కాలం దాకా ఎందుకు వివాహ భాగ్యం కల్గలేదో వీసమంతెత్తు అనుమానాస్పద పరిస్థితి ఎదురైనప్పటికీ కొన్ని ప్రశ్నలు ప్రశ్నించాలను కోవడంలో అవివేకం ఎంత మాత్రం లేదనుకుని మొదలెట్టారు.

"అమ్మాయ్! నీ పేరేంటి?" అడిగింది భగ వంతరావుని కన్నతల్లి సుధమ్మ

చెప్పింది సాఫీగా 'అంబుజవల్లి...'

"ఏం చదివావ్!" అడిగాడు భగవంతరావుని మోసిన తండ్రి.

"బి.ఏ" అంది

"ఏమ్మే కానిచ్చావు కాదూ!" పెదవి విరిచింది తల్లి.

"ఏం వచ్చు??" కళ్ళల్లో కాంతిని జుర్రేసు కోవాలన్న తపనతో అడిగాడు భగవంతరావు.

"ఏం కావాలి?" ప్రశ్నకు ప్రశ్న సమాధానం కాదని తెలిసే అంది అంబుజవల్లి.

## చేసి చూపించు

"నాట్యం వచ్చా! వస్తే చేసి చూపించు" అధి కారంగా కోరారు.

"ఇప్పుడేవస్తా" అని లోనికి వెళ్ళి టేపు ఆన్ చేసి వచ్చి నృత్యమాడింది.

"కథాకళి రాదా?" అడిగింది సుధమ్మ

రాదని అడ్డంగా తలూపింది.

మూతి విరిచింది సుధమ్మ.

"పాడు" ఆజ్ఞ.

పాడింది కమ్మగా

"ఇంగ్లీషులో మాట్లడడం" ఆ ప్రశ్న పూర్తయ్యే లోగా ఇంగ్లీషు దడదడ లాండించేసరికి వాళ్ళ గుండెలు దడదడలాడిపోయాయి.

"హిందీ"

చక చక హిందీ 'బోలి'ంది

అయినప్పటికీ వారి వదనాల్లో తృప్తి కదలాడ లేదు.

కదుపు నిండా మెక్కి లేచారు. బిరజా ఏదో బోధపరచే ప్రయత్నం మొదలెట్టాడు.

"మైడియర్ భగవంతరావు." అనగానే అంతా వెనుతిరిగారు.

అన్నీచేసాను. కాని మరో విద్య నా దగ్గరుంది. చూపించనా!" సూటిగా ప్రశ్నించింది.

"ఒ.కే! చేసి చూపించు..." ఎప్పటిలా అనేసారు.

అంబుజవల్లి తన ప్రదర్శన ప్రారంభించింది. దాని ఫలితం వారి ఎముకలు విరిగాయి.

బిరజా విస్తుపోయాడు.

"ఎలా వుందిరా రాస్కెల్స్! ఏ అమ్మాయిని పడితే ఆ అమ్మాయిని అంగట్లో బొమ్మలా చూడ్డమేకాక, ఆమెతో తల తోకా లేని అర్హతలను శోధించి, ప్రశ్నల్తో వేధించడం మీ హాబీ కావచ్చు. మీలాంటివారికి గుణపాఠం చేతల్లో చూపించడం నా హాబీ... గుడ్‌బై" అంది ఆత్మరక్షణ కోసం నేర్చుకున్న కరాటే ఈ విధంగా ఉపయోగపడినందుకు తృప్తి పడిన అంబుజవల్లి.

—కె. కె. రఘునందన






## దారుణ సిద్ధాంతం

తిండి.నగలూ తప్ప మరేమీ తెలియదు. ఆడది ఒక ఎనిమల్

దబ్బు. పెకూ్బ తప్ప మరేమీ తెలియదు. మగాదొక బీస్ట్.

## "హాయి..."

"నువ్వలా నడుస్తుంటే జగమంతా హాయిగా, కులాసాగా, తేలికగా అనిపి స్తూందా?"

"అవును గురూ!" సంతోషంగా చెప్పాదు.

"సీ తస్సాదియ్యా! నీ మతిమరపుతో చంపేస్తున్నావ్ గదరా? క్రిందికి చూసుకో! నువ్వు పంట్లాం వేసుకోలేదురా!!"

—శ్రీహిత, నేలకొండపల్లి



# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

సంపుటి: 6: జనవరి 1989: సంచిక: 1

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
**(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)**
1650 Ohio Avenue, North Brunswick, NJ 08902
తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



**We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.**


## మా మాట:

తెలుగు కళాసమితికి ఐదు సంవత్సరాలు. ఇన్నేండ్లలో ఎన్నో కార్యక్రమాలు..
దీపావళి, ఉగాది, వినాయక చవితి, శిలాకాలం-సంధ్యారాగం, వేసవి వేడుకలు, మొదలగు కార్యక్రమాలు ఎన్నో నాటికలు, మూడు గంటల నాటకం, త్యాగరాజ త్రిమూర్తి సంగీత దినోత్సవములు, నృత్య పోటీలు, పురాణం, ఆరుద్ర, రామలక్ష్మి, భానుమతి, పుతలీబాయి, రామరాజు, దైవజ్ఞశర్మ, డా. B. రామమూర్తి, మూంటాలిన్ శ్రీనివాస్, శోభానాయుడు, వంశీ ఆర్ట్స్ థియేటర్స్, బాలాంత్రపు రజనీకాంతరావు, సరళాకుమారి శాస్త్రి, శ్రీ వెంగళరావు, మొదలగువారి కార్యక్రమములు. సన్మానాలు (జే.కె.రెడ్డి గారిది కూడా). వనవిహార కార్యక్రమములు, యువజన సమావేశాలు, ... ఇంకా ఎన్నెన్నో... ఎన్నారకాల పిండివంటలు, నృత్యగీతాలు, ఏకాంకికలు, ప్రహసనాలు, వేదపఠనాలు, పిల్లల నాటికలు, సాహిత్య సమాలోచనలు యిలాంటి వెన్నో.
25 మందితో మొదలై 210కి పైగా యావజ్జీవ సభ్యులు, 150 పైగా సభ్యులు, 37 మందికి పైగా వాణిజ్య ప్రకటనదారులు, తెలుగుజ్యోతి ప్రచురణలు, మొదలగు అభివృద్ధి చిహ్నాలు.
తోడ్పాటునిచ్చిన సముదాయాలలో సహాయపడ్డ వ్యక్తులు, సలహాదారులు, పిల్లలు, యువజనులు, మహిళలు, సమీక్షకులు, విమర్శకులు, ప్రశ్నలరు, పైవారు, వివిధ స్కూళ్ళ ప్రిన్సిపాల్స్, జానిటర్స్. వీరందరూ... ఎన్నో సంస్థలలోని కార్యకర్త సభ్యులు వీరందరికీ..

.. ఎందరో మహానుభావులు
అందరికీ వందనములు
కొందరికి అభినందనలు
మరెందరికో కృతజ్ఞతలు,

నూతన సంవత్సర శుభాకాంక్షలతో ... తె. క. స

(క.6).

## విషయ సూచిక:


1. చేసి చూపించు ... కథ.. కే.వే. రఘునందన ... 3
2. శిలాకాలం-సంధ్యారాగం-సమీక్ష.. మహేష్ సలాది ... 5
3. నేటి మానవతావాదం .. గేయం.. ఇందిర కొల్లి ... 5
4. తెలుగుజ్యోతి ..... క. 6 ... 7
5. అమెరికా సామెతలు ... లీల ... 7
6. వార్తలు ... 7
7. సంక్రాంతి ... రాళె అంబారావ్ ... 9
8. శత పురుషుడు .. గేయం.. జ్వాలాముఖి ... 10
9. మకర సంక్రాంతి.. గేయం.. సూర్యదేవర రవికుమార్ ... 10
10. మంగళగీతం ... దేవులపల్లి కృష్ణశాస్త్రి ... 10
11. ఒకకే విత్వం ... త్రిపురనేని శ్రీనివాస్ ... గేయం ... 10
12. టైం బాంబ్ ... గేయం ... మహేంద్ర ... 10
13. 20 QUESTIONS ... K.V. RAO ... 11
14. మందభాగ్యుడి మంద హాసం.. కథ... వసుంధర ... 12, 13
15. ఇదో పెళ్ళి కథ ... కథ... బులుసు వెంకటేశ్వర్లు ... 15
16. MISC. APPEALS ... 17
17. అంతర్యాలు-అనుబంధాలు .. కథ... యస్వీ జోగారావు ... 18, 19
18. సంచులు ... కథ ... శింగిసెట్టి సంజీవరావు ... 18, 19
19. ఆపాటు ... కథ ... జయాం నాగరాజ్ ... 20, 21
20. గులాబీ ... గేయం ... శ్రీ విరించి ... 21
21. నువ్వా అంతే ... గేయం .. కన్నెగంటి చంద్రశేఖరరావు ... 21
22. TAXES ... DAMA VENKAIAH ... 23
23. గోదాదేవి వైభవము .. బంగారు సరోజినీ దేవి ... 25
24. MATRIMONIAL ... 26, 27
25. సైట్ డ్యూటీ ... కథ.. డాక్టర్ వి. చంద్రశేఖర్ ... 29
26. మృత్యువు ... గేయం ... వాణీ రంగారావు ... 29
27. తామస ఫలం ... కథ.. ప్రయాగ రామకృష్ణ ... 30
28. మహాత్ముని మహితోక్తులు .. తుర్లపాటి శంభయ్యాచార్య ... 30
29. కాలోటకు వసంతం రాదు ... కథ.. పైడిపాల ... 31
32
30. పండుగలు - 1989 ... 32
31. TANA NEWS ... 32
32. QUESTION OF THE MONTH .. KV RAO ... 33
33. APPLICATION FORM ... 33
34. BHAGAVAD GITA DISCOURSES ... 34
35. రామాయణ్ .. కథ ... విశ్వనాథ పావని శాస్త్రి ... 35
36. ANSWERS TO 20 QUESTIONS ... 35


30


*EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.*



*Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.*

*PLEASE PATRONIZE OUR ADVERTISERS......*


అల్లుమీద:
సంక్రాంతి సరదా.. మారేమండ శ్రీనివాసరావు, శ్రీశైలం
కోరికల వరదా... నాని, విజయవాడ.


**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

తెలుగు కళా సమితి
సమర్పించిన

# శీతాకాలం - సంధ్యారాగం

సమీక్ష

12-11-'88 ఆదివారం మధ్యాహ్నం తెలుగు కళా సమితి సమర్పించిన "శీతాకాలం - సంధ్యారాగం" కార్యక్రమం ఒక వినూత్న సరళిలో - విజయవంతంగా శుభాకాంక్షలను అందుకొంది. శీతాకాలం - అందులో ఆదివారం - వినా సరే సభ్యులు, అతిథులు అనేకమంది "న్యూయార్క్" లో చాలా కాలం తరువాత సమర్పించిన ఈ కార్యక్రమానికి ఎంత దూరంలో వున్నా, ఎంతో దూరంలో వున్నా విచ్చేసి ప్రదర్శనను జయప్రదం చేశారు.

కార్యక్రమంలోని కొన్ని ముఖ్య, నూతన అంశాలు:

కార్యక్రమం చక్కని, రుచికరమైన విందుతో ప్రారంభమయింది.

సాంస్కృతిక కార్యక్రమం - శ్రీమతి ప్రభ రఘునాథ్ గారు ఆలాపించిన - "పరమేశ్వర - వరభక్తవశంకర" భక్తి పారవశ్యమైన ప్రార్థనాగీతంతో మొదలయ్యింది.

తెలుగు కళా సమితి ఉపాధ్యక్షులు శ్రీ మహేష్ సలాది నిర్వహించిన ఈ కార్యక్రమం మొదట శ్రీ గంటి ప్రభాకర్ ఆలాపించిన చక్కని వేణుగానం, మౌత్ ఆర్గాన వాయిద్యంతో ఉత్తేజకరంగా ప్రారంభమయ్యింది.

తెలుగు కళా సమితి - మొట్టమొదటిగా తెలుగు ప్రజకు సమర్పించిన - వినూత్న అంశం - శ్రీ తిరుపతి సత్యప్రకాష్ గారి సితార వాయిద్యం - ఆయనకు సహకారం తబలా వాయిద్యంపై అందచేసిన శ్రీ ప్రశాంత్ కొచ్చెర్లకోట - ఆహూతులను ఆశ్చర్య ఆనందాలలో పరవశింపచేసింది - ప్రేక్షకుల కోరకపై వీరి ప్రదర్శనను కొనసాగించడం కూడా జరిగింది.

ఎన్నిరోజుల తరువాత వీనులవిందుగా, ప్రేక్షకులను పరవశింపచేసిన కుమారి భారతి అమ్మనమంచి అన్నమాచార్య కీర్తనలు అందరిని ఆకట్టుకొంది.

తెలుగు కళా సమితి కార్యక్రమాల్లో మొదటిసారిగా ప్రేక్షకులను నవ్వించి, కవ్వించిన శ్రీ యడవిల్లి నగేష్ హాస్య సంభాషణలు అందరిని ఆనందపరిచాయి.

ఆంధ్రదేశంలో అభ్యసించిన శాస్త్రీయ సంగీతాన్ని శ్రీ కృష్ణప్రసాద్ ఆలాపించి పరవశింపచేశారు.

సాయంసంధ్య ప్రత్యేక ఆకర్షణగా అందరూ కొత్తవారు నటించిన - శ్రీ కలిదిండి సన్యాసిరాజు దర్శకత్వం వహించిన, శ్రీయుతులు సన్యాసిరాజు, దండు విజయ, వేగేశ్న రామకృష్ణంరాజు, మహేష్, రామ ఏ. మంచిలు నటించిన "వరుడు కావాలి" నాటిక - తెలుగు దేశంలో బ్రహ్మచారుల అవస్థలను అవగాహింపచేసింది. డా॥ ఉప్పొ జోస్యుల సత్యనారాయణ నాటకానికి సాంకేతిక సహకారం అందించారు.

భారతదేశంలో - గుంటూరులో కొంతకాలం నివసించి ఆ కొద్ది కాలంలో చక్కని తెలుగు భాషను నేర్చుకొని, ఈ ప్రదర్శనకు విచ్చేసిన అమెరికావాసి శ్రీమతి రూత్ నగ్గన - ముఖ్య అతిథిగా బహుమతులనందచేసి, తమ ప్రసంగంలో ప్రదర్శనను ఎంతో మెచ్చుకొన్నారు.

కార్యక్రమ నిర్వహణ ఖర్చుంతా విరాళంగా అందచేసిన ఇరువురి దాతల వలన, కార్యక్రమ సమర్పణ వల్ల ఉత్తేజుడై వెంటనే $100 అందచేసిన ఒక సభ్యుని వలన - కార్యక్రమం సభ్యులకు, అతిథులకు కూడా ప్రవేశరుసుము లేకుండా అందచేయబడింది.

కార్యక్రమానికి విచ్చేసిన అందరిని తమ తమ వంటకాలతో - ఆశీర్వదింపచేసిన - "అన్నపూర్ణలు" - శ్రీమతులు - చిమ్మిరి విజయలక్ష్మి, వెంగాయమ్మ చిమ్మిరి, నిర్మలా రెడ్డి, విజయ లక్ష్మి, విజయ సలాది, డా॥ పార్వతీ సోలవరపు, పర్వతవర్ధిని అమ్మనమంచి, సావిత్రి ప్రసాద్, ప్రమా మైలవ, రాధారాణి గుడివిందల, దామ సుజాతలక్ష్మి, ఏయునదే మాటూరెట్టి లక్ష్మి, జ్యోతీ రావ్, నాని, ఇంకా ఎందరో.... అందరికీ మా వందనములు.

శ్రీ యమ్. డి. యన్. రావ్ వందన సమర్పణ తరువాత తేనీటి విందుతో కార్యక్రమం ముగిసింది.

ఈ కార్యక్రమ నిర్వహణలో అన్ని రంగాలలో సహకారం అందచేసిన డా॥ కే. వీ. రావ్, శ్రీ దామా వెంకయ్యలకు మా ప్రత్యేక కృతజ్ఞతలు. కార్యక్రమం సమయానికి మొదలై, ముగియడం ఎంతో ఆనందింపచేసింది.

శీతాకాలం - సంధ్యారాగం కార్యక్రమం జయప్రదం కావడంగా, తెలుగు కళా సమితి సగర్వంగా మున్ముందు న్యూయార్క్ లో కూడా కార్యక్రమాలు అందించడానికి కృషిచేస్తుంది.

ఈ కార్యక్రమానికి విరాళం అందించిన దాతలతో పాటు, మున్ముందు సభ్యులు కార్యక్రమాలను "sponsor" చేస్తే ఇంకా చక్కని కార్యక్రమాలు అందించడానికి వీలవుతుంది.

కార్యక్రమానికి సభ్యులతో పాటు - ఎందరో అతిథులు విచ్చేసారు. ఎందరో కొత్త కళాకారులు పాల్గొని ఈ కార్యక్రమంలో ఒక వినూత్న కళను తెచ్చారు.

కార్యక్రమ నిర్వహణలో సహకరించిన అందరికి మా కృతజ్ఞతా పూర్వక అభివందనములు

— మహేష్ సలాది,
ఉపాధ్యక్షుడు.

విశాలావారు వాళ్ల తగ్గడానికి మందు తీసుకుంటున్నారుగా - ఇప్పుడెలా వుంది? - కాత్యాయిని అడిగింది కనకవల్లిని.
'తగ్గడమా? వారంరోజులనుంచి మనిషే కనిపించడంలేదు. పేపర్లో వేయిస్తే పది మందికి తెలుస్తుందని వెనకాడుతున్నాను' అన్నది కనకవల్లి.

## నేటి మానవతావాదం

గజ్జి కుక్క పిల్లలను
బిచ్చగాళ్ళను
కుష్టు రోగులను
ఇంకా ఇంకా
అగాధాల్లో
అంధకారంలో
జీవించే
అభాగ్యులను
చేరదీసి
సేద తీర్చి
సేవలు చేసే
గాంధీయుడిని
నిన్నటి
మానవతావాదిని
కలిశావా?
క్రిక్కిరిసిన ట్రైన్‌లో!
అందరి లాగే
అతగాడిని
నీవూ వెలివేయకు!
నీ గమ్యం చేరే లోపలే
ఒకే ఒక్క మాట
చల్లటి మాట
అతడి
సేద తీరే మాట
ఆ మానవతావాది
చెవిలో
గుసగుసగానైనా
చెప్పు!!

— ఇందిర
SUFFERN, NY

A QUOTE.

HEAVEN: A FAMILY WITH AMERICAN SALARY, CHINESE COOK, BRITISH HOUSE AND JAPANESE WIFE.

HELL: A CHINESE SALARY, BRITISH COOK, JAPANESE HOUSE AND AMERICAN WIFE.

— FROM PARADE MAGAZINE.

OUR THOUGHTS

TO FIRST ONE: INDIAN BORN PARENTS

TO THE SECOND: AMERICAN BORN INDIAN KIDS...

(K.R.)

JUST A HUMOR. THATS ALL!!

718-899-5959 OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

## Message to Non-Resident INDIANS WORLDWIDE

**YOU CAN EARN INTEREST ON NRI DEPOSITS IN INDIA**

**UPTO 17.92% PER ANNUM ON YOUR NON-RESIDENT RUPEE (NRE) DEPOSITS**

(Yield for a 5-year deposit with reinvestment plan)

**UPTO 11.34% PER ANNUM ON FOREIGN CURRENCY NON-RESIDENT (FCNR) DEPOSITS**

(Yield for a 3-year deposit with reinvestment plan)

The deposits are:

- Repatriable.
- Free of income tax and wealth tax in India.
- Free of gift tax for gifts to close relatives.

There are various attractive schemes to suit individual needs.

For details and personalized service contact any of our nearest overseas branches or any of our 1701 branches in India.

Effective FCNR Rates From August 1, 1988 US$

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 1 Year | 9.50% | 9.73% |
| 2 Years | 9.75% | 10.49% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया (भारत सरकार का उपक्रम) **Bank of India** (Government of India Undertaking)

Call for Further Information
Our Toll-Free Number: **1-800-232-2828**
(Outside New York)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India.

IN U.S.A. and WEST INDIES contact:

**NEW YORK BRANCH**
277 Park Avenue
New York, NY 10172
(212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
555 California Street
Suite #4444
San Francisco, CA 94104
(415) 956-6326

**WEST INDIES BRANCH**
P.O. Box 694
Grand Cayman
Cayman Islands
West Indies

## "తెలుగు జ్యోతి" – రీతి, నీతి, గతి, పరిణతి

1984 జనవరిలో జననమందిన తెలుగు కళాసమితి, తెలుగుజ్యోతులు కు ఈ జనవరికి 5 సంవత్సరములు దాటాయి. శైశవమిదలి బాల్యంలో ప్రవేశించాయి. ఎన్నెన్నో సాధించాలనుకున్నవి. కొన్నింటిని సాధియగలిగాము. క్రమము తప్పకుండా ఇంతవరకు ఈ జ్యోతి వెలుగులు ప్రసరిస్తూనే ఉన్నాయి. సుమారు 215 మంది యావజ్జీవ సభ్యులు, మరో 150 మంది సాధారణ సభ్యులు ఇందులో ఉన్నారు. అమెరికాలో 35 రాష్ట్రాలకు ఈ జ్యోతి వెళ్తుంది. ఈ జ్యోతి ఇలాగే దినదిన ప్రవర్ధమానమవ్వాలంటే మీ అందరి సహకారము కావాలి. అమెరికా అంతటికీ వెళ్తున్న పత్రిక ఇది ఒక్కటేనేమో! ఈ క్రమము చెదరకుండా ఉండాలంటే ఒక "తెలుగుజ్యోతి" నిధి ఏర్పాటు చేయవలెనని నిర్ణయమయినది. జ్యోతి ప్రచురణకు, వితరణకు కలిసి నెలకు 650 డాలర్లవుతుంది. ఇందులో కొంత వాణిజ్య ప్రకటనల ద్వారానూ, మరికొంత సభ్యత్వరుసుముల ద్వారాను, మరికొంత దాతలవల్లనూ బొటాబొటిగా సమకూరుతోంది. కానీ వృద్ధి చేయటానికి ఇంకా సమయము వెచ్చించవలసి వస్తుంది. ఇప్పటికే నెలకు సుమారు 55 గంటలు పడుతున్నది. ఒక నిధి అంటూ ఏర్పడితే నికరమైన ఆదాయము వచ్చి నిలకడగా నిలబడే పరిస్థితులు ఏర్పడుతాయి. ఈ నిధికి కనీసం 1,000 డాలర్ల విరాళాలు గానీ, లేకపోతే ఒక నెలకు సరిపోయే ఖర్చులు గానీ ఇవ్వగలిగినవారు ముందుకు రావాలి. జ్యోతి వల్ల పొందగలిగే లాభాలు దాన్ని చదివినవాళ్ళకు తెలుస్తుంది. ఈ జ్యోతి సహాయనిధికి ఇప్పటికే కొంతమంది దాతలు ముందుకు వచ్చారు. మరికొందరు ఉదార స్వభావులు, సాహితీ సహాయకులు, పోషకులు రావలెనని కోరుతున్నాము. ఈ జ్యోతి లాంటి వత్తికి చమురు పోసి. ముందుకు రండి! ఈ జ్యోతి ఉద్యమాన్ని నిరాటంకంగా సాగించడానికి తోడ్పడండి..... "కి.ర."




## అమెరికా సామెతలు ... 'లీల' PORT WASHINGTON, NY

1. నా కారు స్టార్టు కాలేదు. నీ కారు నాకిచ్చి సబ్‌వేలో వెళ్ళమన్నట్లు
2. ఫ్లైట్‌లో నీ హ్యాండ్ బాగ్ వైట్ చూస్తే ఎవ్వరైనా ఆదరికి రారు.
3. ఈ దేశంలో స్ట్రీట్ పోల్ మీద నివసించగలవాడు పరమాత్మునితో సమానం
4. నిండు ట్రక్కు లోకాకదు.
5. స్నోలో స్కీయింగ్ వెళ్ళినవాడికి చలేమిటి.
6. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ముందు సాంబ్రాణి కడ్డీ వెలిగించినట్లు.
7. ఇల్లు పక్కిదిద్దుకోగలుగుతే హిందూటెంపుల్‌కు వెళ్ళినంత పుణ్యం.
8. ఎపార్టుమెంట్ ఓనర్ని హీటింగ్ ఇవ్వమంటే, అలా ఎక్సర్సైజ్ అవుతే హెల్త్‌కు మంచిది అన్నట్లు
9. ఇంట్లో ఎటు చూసినా గార్బేజీ కంపు, బయటకొస్తే ఖరీదైన పర్‌ఫ్యూమ్ వాసన.
10. నోరుగలవాడు మార్నింగ్ మలేషియాలో వుండి, ఈవెనింగ్ వడిచి మళ్ళీ ఇంగ్లండ్ వెళ్ళగలడు.

## సంగీత త్రిమూర్తి దినోత్సవము.
## శనివారం, మార్చి 18, 1989 .. 9 గంటలకు

RUTGERS UNIVERSITY, NEW BRUNSWICK, NJ

వివరాలకు: చలికొండ (201) 937-6991, వేమూరి (201) 251-4983; ప్రభ (201) 463-0876, పోలేపల్లి (201) 264-7422, రంబారావు (201) 463-5472,

---

## ఉగాది కార్యక్రమము, ఏప్రెల్ 8, 1989 శనివారం, PISCATAWAY, NJ లో

---

1. ప్రముఖ జానపద విద్వాంసులు శ్రీ కె. శివప్రసాద్ ప్రముఖ ఆంధ్రనాట్య కళాకారుడు శ్రీ కళాకృష్ణ ఏప్రెల్/మే/జూన్ మాసములలో అమెరికా పర్యటనకు ప్రయత్నములు జరుగుచున్నవి.
2. రాజాలక్ష్మి అవార్డు గ్రహీత డా. సి. నారాయణరెడ్డిగారు కే.వి.రావు– జ్యోతి రావు అవార్డు స్వీకరణ నిమిత్తము జూన్ నెలలో అమెరికాకు రానున్నారు. వివరములను త్వరలో తెలుపుతాము.

---

ప్రతి సంవత్సరము లాగే ఈ ఉగాది కూడా ఆంధ్ర జ్యోతి సహకారంతో, శ్రీపురాణం సుబ్రహ్మణ్య శర్మగారి పర్యవేక్షణలో ఉగాది మినీ కథల పోటీలు జరుగనున్నవి. ఈ పోటీల బహుమతులకై విరాళాలు కావాలి. మీ మీ విరాళాలను మన సంఘ కార్యాలయమునకు పంపించండి ——— తె.క.స.

---

సంతాపం: మన సమితి హితవరులు, సభ్యులు డా. చెరువు లక్ష్మణరావు, డా. శాంత దంపతులు డిసెంబరు 31, 1988న తమ స్వగృహంలో అతి దారుణమైన పరిస్థితులలో దుర్మరణం పాలైనారని ప్రకటించుటకు చింతిస్తున్నాం. ALBERT EINSTEIN UNIVERSITY OF MEDICINE లో NUCLEAR MEDICINE PROFESSOR గా పనిచేస్తున్న లక్ష్మణరావు గారు, NEW ROCHELLE HOSPITAL లో EMERGENCY PHYSICIAN గా వున్న శాంత జనవరి 1, 1989న ఎన్నిమార్లు ఫోను చేసినా పలుకక పోయేసరికి, వారి బంధువులు LARCHMONT, NEW YORK, లో ఉన్న వారి గృహము తలుపులు తెరిచివుండిన కారణం చేత పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు MASTER BEDROOM లో కత్తిపోటుల కారణంగా హత్య చేయబడ్డ చెరువు దంపతులను కనుగొన్నారు. ఈ పత్రిక ప్రెస్సుకు వెళ్ళే సమయానికి, ఈ దారుణానికి కారణం గానీ, కారణభూతులైనవారిని కానీ కనుగొనబడలేదు. ఆంధ్రవిశ్వవిద్యాలయములో INORGANIC & RADIO CHEMISTRY లో Ph.D పుచ్చుకున్న లక్ష్మణరావు గారు 20 సంవత్సరములకు పైగా ఈ దేశంలో వున్నారు. గత 12 ఏండ్లు గా Larchmont లో వుంటున్నారు. Nuclear Medicine Department కు అధిపతిగా వుంటున్నారు. ఎక్కువ మంది RESEARCH విద్యార్థులు కూడా వున్నారు. తమ పిల్లలు పెద్దవాళ్ళు ఇద్దరు [illegible] పెద్దవారైన వెనుక శ్రీమతి శాంతగారు MD పట్టం 1984 లో పుచ్చుకుని PHYSICIAN గా పనిచేస్తున్నారు. కుమారుడు ARUN డాక్టరు పట్టా పుచ్చుకుని ప్రస్తుతం UCLA లో వున్నాడు. కుమార్తె ఆరతి BE (CHEM ENGG.) MBA చదువు వెనుక ప్రస్తుతం TORONTO లో వున్నది. లక్ష్మణరావు గారు పరోక్షంగా తెలుగు వారికి, తెలుగు సంఘాలకు ఎంతో సహాయం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియచేస్తూ ఈ అమానుష కార్యానికి బాధ్యులైన వారికి తగు శిక్ష పడాలని తె.క.స. కోరుతున్నది . . . . . . . . . <కి.ర>



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE AND PENSION SERVICES

**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**

(718) 762-7173
(718) 961-3654
(201) 463-0876

SEMINARS ON TAXES, INSURANCE AND PENSION TOPICS

CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# సంక్రాంతి

- రాణీ అంబరావు
FLUSHING, NY.

సంక్రాంతి పండుగ మన దేశమంతటా జరుపుకునే పండుగ ఉత్తరాది వారు ఒకలాగు, దక్షిణాది వారు మరొకలాగూ పండుగ వేడుకలు చేస్తారు.

ఆ రోజు వరకు సూర్యభగవానుడు దక్షిణాయణములో వుండి ఉత్తరాయణములో ప్రవేశించుతాడు. ధనుర్రాశిలో నున్న రవి, మకర రాశిలో ప్రవేశించుతాడు కాబట్టి దీన్ని మకర సంక్రాంతి అని కూడా అంటారు.

ఇది క్రొత్త పంటలు వచ్చే సమయము. దాసరులు పదములు పాడుతూ నాట్యం చేసే సమయము. ఆంధ్రదేశములో బంతి పూలతో గొబ్బెమ్మలను అలంకరించి, పూజించి, పసుపు కుంకుమలను పరస్పరం యిచ్చుకుంటారు. ఈ మాసములోనే వ్రతదీక్ష బూని రాధ, గోపికలు కఠోర నియమములను పాటించి కాత్యాయనీ వ్రతం సలిపారు. ప్రతిరోజూ తెల్లవారుఝామున లేచి, యమునా నదిలో స్నాన మాచరించి, జగన్మాత యైన కాత్యాయనీ దేవిని భక్తి, శ్రద్ధలతో ఆరాధించి, పూజలు సలిపి, సుందర విగ్రహ మూర్తి యయిన గోపాల కృష్ణుని తమకు భర్తగా ప్రసాదించుమని కోరుకుని, తమ యిండ్లకు చేరుకునే వారు. భోగి రోజున యీ వ్రతం సమాప్తి అవుతుంది. ఆ రోజు రాత్రి కాత్యాయనీ దేవి ప్రత్యక్షమై, వారి మనో వాంఛ ఫలిస్తుందని అభయమిస్తుంది. ఇక గోపికల ఆనందమునకు సరి యేముంది? యశోదా నందనుడు వారికి సాక్షాత్కరించి ఆ రోజు నుండి యిక మీ వాడను అని అనుగ్రహించినాడు.

ఈ సంక్రాంతి సమయములోనే క్రొత్త అల్లుళ్ళకు వైభవంగా కానుకలందిస్తారు. పిల్లలు బొమ్మల కొలువుల నమరుస్తారు. ప్రతి యింటి ముందర రంగవల్లులు తీర్చిదిద్ది అలంకరిస్తారు. తెల్లవారేసరికి గుళ్ళల్లో ఎన్నో పూజలు చేసి ప్రసాదాలను పంచిపెడుతారు. ఈ సమయములోనే బంతులు, చేమంతులు విరబూసి పుష్ప వర్షం కురిసినట్లుంటుంది. గోపికలు పొందిన ఆ దివ్యానుభూతికే, ఆ మహాభోగానికి ఫలితంగా దీనికి "భోగి పండుగ" అని మరో పేరు. హృదయరంజితమైన ఈ గోపికల కథయే "తిరుప్పావై" తమిళంలో మార్గళిలో పెరుమాళ్ళ సేవ చేసి తిరుప్పావై పాడి మంచి ప్రసాదాలు పంచి పెట్టేవారు మా స్నేహితురాలు కృష్ణవేణి గారు. సంక్రాంతి సంబరాలు ఎన్నో వున్నాయి. పదివేల మైళ్ళు వచ్చినా మనమందరమూ కలిసి సంతోషాన్ని పంచుకుంటూ సంక్రాంతి పండుగను మనోజ్ఞంగా చేసుకోవటం మన సంస్కృతికి చిహ్నం.

---

Apartment Available.

One Bedroom Apartment with Balcony is available From February 1, 1989 at Margate, off Route 1 in Edison, NJ. Walk to Menlopark Mall, NY Bus and Train. Rent at $655/Month including utilities. Please call: Madhukar at (201) 287-3163

(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991

Member of NJ & NY Bar

## శక పురుషుడు

వచ్చినవాడు ఫల్గుణుడు కాదు
సభజొచ్చిన జోదు
సాలభంజికల శేష ప్రశ్నలకు
కనీస సమాధానం కూడా కాదు
వచ్చినవాడు ఫల్గుణుడు కాదు

వృక్షంలేని దేశాన
కార్చిచ్చు సాగిన అరణ్యాన
శూన్యం సృష్టించిన దైన్యంలో
దూసుకవచ్చిన ధూర్తకీర్తి వ్యాపారి
కాలం కాలుజారిన వేళాకోళంలో
కలల్ని కొల్లగొట్టిన ముద్దుల మాయావి

వచ్చినవాడు అభిమాన ధనుడూ కాదు
సమస్యల్ని మచ్చిక చేసుకుని
కర్తవ్యాల్ని కాజేసిన సభయా వినోది
అవకాశం వశం చేసుకున్న నిశ్శబ్ద శబ్దవేది
వచ్చినవాడు ఫల్గుణుడు కాదు

తానే సభయై పురావైభవ ప్రాభవమై
అవతార శోభను ఆవహించుకున్న
హంగుల నివాళి రంగుల రాచకేళి
వచ్చినవాడు ఫల్గుణుడు కాదు

ఉనికి చచ్చిన పృచ్ఛకులు
నిత్య నైవేద్యం అర్చకులు
దిక్కు తోచని దర్శకులు
దినవెచ్చం విమర్శకులు
వీధులు సత్య సమాధులు

దృశ్యాలు నిత్య హత్యాసదృశాలు
రంగాలు జీవన మరణ మృదంగాలు
భావావేశం గతితప్పిన పతాక సన్నివేశం

నాందీ ప్రస్తావన ప్రసక్తి లేదు
విష్కంభ సంరంభం మహాజోరు
మంగళం అమంగల మాంగల్యం
భరత వాక్యం దీనహీన బలాత్కారం

వచ్చినవాడు ధీరోదాత్త నాయకుడే కాదు
సకల పాత్రధారీ వికల వేషవిహారీ
నవరస వాచాలీ నటధూర్జటి కళాకేళీ

ఆంగిక లయవిన్యాసీ ఆహార్య యమసన్యాసీ
వాచక మహోపన్యాసీ ఆదిమధ్యాంత లయవిశేషీ
అభినయం అగాథం సర్వం జగన్నాథం
ఈ తెరచిరిగిన నాటకం కథకు మాత్రం మహా కాటకం
వచ్చినవాడు ఫల్గుణుడు కాదు

మాటలు విటుల కోటలు
పాటలు భటుల సయ్యాటలు
ఇతివృత్తం స్వగత స్వాగత సమాయత్తం
శిల్పం అల్పానల్ప ప్రకాశ వికల్పం
సత్యం శివం సుందరం స్వయం భూమందిరం
కావ్యం నిర్మల స్వప్నాల రక్త సావం
సహృదయత దోచిన విధేయత

తమాషాగా తెర ఎత్తినవాడు
రంజుగా రంగప్రవేశం చేసినవాడు
సామాజికులతో సరసానికి దిగిన కీడు
నలుపు తెలుపుల వలపుల రేడు
రంగస్థలం ఆక్రమించిన విదూషకుడు
వచ్చినవాడు ఫల్గుణుడు కాదు

ధీరోద్ధతుల వసంతోత్సవం
ఖల నాయకుల రసనిష్పత్తి
కలసిన పాత్రల కలవని భాషలు
ఆత్మీయ శకటాలు తారుమారు
వచ్చినవాడు ఫల్గుణుడు కాదు

జీవితం
శకారుని చేతుల్లో పడ్డ వసంతసేన
సమాజం
శిరచ్ఛేదం పాలైన చారుదత్తుని మహాప్రాణం
తిరుగుబాటు
పట్టుబడ్డ సామాజికుల రాజద్రోహం

రసలుబ్ధుల తొక్కిసలాట
విరిగిన మృచ్ఛ కటికం
పిక్కటిల్లిన వికటాట్టహాసం
క్షతగాత్రుడు సూత్రధారుడు

వచ్చినవాడు సభజొచ్చిన జోదు
నిన్నటి రాజశ్యాలకుడు నేటి శక పురుషుడు

—జ్వాలాముఖి

## మకర సంక్రాంతి

సుప్తహృదికి చైతన్యపు చురకత్తులు
సప్తాశ్వుని గమనానికి సరిహద్దులు
సకల వ్యధా వనవాటికి జ్వలనార్చులు
మకర సంక్రాంతి దివ్య మంగళాహాలు

ధాన్యలక్ష్మి కర్షక గృహ ద్వారస్థిత
పౌష్యలక్ష్మి పల్లెపల్లె బహుజనహిత
భూలక్ష్మికి ఒళ్ళంతా పులకరింత
మకర సంక్రాంతి దివ్య మహిమయిదంత

ముగ్గులతో గొబ్బిళ్ళతో ముంగిళ్ళు
పసుపులతో తోరణాల వాకిళ్ళు
వరసలైన హృదయాల్లో పరవళ్ళు
మకర సంక్రాంతి కోరు మామూళ్ళు

శరజ్జ్యోత్స్నలై మనసుల విరబూస్తాయ్
మలయ పవన డింభకులై మది దోస్తాయ్
ఉత్సాహపు లాహిరిలో ఊగిస్తాయ్
సంకురాత్రి సంబరాలు సాటిలేనివోయ్

— సూర్యదేవర రవికుమార్

## ఒక కవిత్వం

సముద్రం నుంచి
పల్చటి నీటిపొర కత్తిరించి
ఆకాశంలోకి విసిరేస్తే
ఒక మబ్బు
ఒక వాన
ఒక తొలకరి
బాధ నుంచి
బరువైన నిశ్వాసాన్ని మోసుకొచ్చి
మనుషుల్లోకి విసిరేస్తే
ఒక కవిత్వం
ఒక తిరుగుబాటు
ఒక మార్పు

— త్రిపురనేని శ్రీనివాస్

## మంగళ గీతము

తెలుగు తల్లికి మంగళం మా కల్పవల్లికి మంగళం
కొలుచు మా యెద నిలుచు మా రాజ్ఞీమతల్లికి మంగళం
ప్రాతక్రొత్తల కౌగిలింతల ప్రసవమగు బంగారు కాంతుల
భావికాల స్వర్గమమరుచు ప్రౌఢ ప్రతిభకు మంగళం ॥తెలుగు॥
నాగరకతను వలచి మెచ్చిన నాడునాడులు తరలి వచ్చిన
భోగభాగ్యము లందజూపే రాగరమణికి మంగళం ॥తెలుగు॥
వేదవేదములన్ని తరచి వాదభేదములన్ని మరచి
స్వాదు ధర్మపథమ్ము పరచు విశాల శీలకు మంగళం ॥తెలుగు॥
నాకమందిన పగటివేళ నరకమంటిన కారురేల
ఏకగతి తెలుగమ్మ నడిపిన ఏకసారధి కెపుడు మంగళం ॥తెలుగు॥

— దేవులపల్లి కృష్ణశాస్త్రి

## టైం బాంబ్

జీవితం భవంతి లోపల
ప్రతి మనిషీ ఒక టైం బాంబ్
వత్తి ఎప్పుడో దూరంగా అంటించబడే వుంది
మనిషి అంతస్థు లెక్కుతున్నా
వడికెట్లు జారుతున్నా
వగరుస్తున్నా. విదురిస్తున్నా
బాంబుకు అమర్చిన గడియారం తిరుగుతూనే వుంది
ప్రతి క్షణం తర్వాత బాంబు యిప్పుడు పేలలేదనే సంతోషం
ప్రతి క్షణం బాంబు యిప్పుడు పేలుతుందేమోనని భయం
ముగింపు తెలిసిన పూర్తి సస్పెన్స్ సినిమా జీవితం
మనిషినీ. లోకాన్నీ కాలాన్నీ
జీవితం అనే స్వప్నాన్నీ భగ్నం చేయబోతూ పేలనుంది
టైం బాంబ్

పారిపోండి!
"సెంటికటి కవ్వల" దొరుకుతోంది "పెయిన్ బామ్"

— మహేంద్ర

K.V.Rao



## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month 20 interesting questions will be asked and the answers provided elsewhere in this issue. This month, the subject is, wool. For 12,000 years, since man realized that with sheep he could roam and prosper on the windswept mountians and plains of southwest Asia, wool has been a civilising force. Man certainly discovered the food value of sheep before wool, but when he fashioned garments to protect his body from hot or freezing temparatures, he learned that sheep could be worth more alive than dead.

1. Are there any more 'wild' sheep (not goat) in the world ?
2. On what factors does the quality of wool, depend ?
3. How is wool processed and graded ?
4. How does wool differ from other types of clothing used for clothing ?
5. What is wool grease or yolk ?
6. Can you fleece a sheep without clippers ?
7. Is wool (a) elastic ?,(b) bendable ?(c) burnable ?,(d) water resistant?
8. Is wool biodegradable ? Eaten by moths ?
9. Is wool good insulating agent ?
10. Do sheep require clothes or covers to cover them to give good wool ?
11. Can wool adsorb sounds ?
12. How many types of wool are there ?
13. Can wool be obtained from other animals other than sheep and goats ?
14. How is felt made and what are its uses ?
15. World's finest wool comes from ......?
16. Which countries are world's leading exporters of wool ?
17. Which countries are world'd leading importers of wool ?
18. Name some types of woolen clothes made and what are they mixed of ?
19. Is there any 'nonkosher' wool ?
20. Where is world's oldest carpet (woolen) ?

Answers on page no.......35

CONVIENIENT ONE STOP SHOPPING
VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

VIRANI JEWELER'S
WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS
24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS
All our products are fully guaranteed!
548-4111

Jesal Sari
LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS
548-4110

EDISON APPLIANCES
House of 110/220 Volt Appliances
Low Low Prices on
TV's • V-C-R's • Cameras
Luggage • Perfumes • Blenders
Cookers • Irons • Corningware
and many other Electronic and Household Items
494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about ¼ mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ

# మందభాగ్యుడి మందహాసం



— వసుంధర

బియ్యే పాసైనప్పట్నించీ ఉద్యోగాల కోసం అప్లై చేస్తూ ఉన్న ఊళ్ళోనే యూనివర్సిటీ ఉంది కదా అని ఎమ్మేలో చేరాను. ఎమ్మే డిగ్రీ కూడా వచ్చింది కానీ ఉద్యోగం రాలేదు. ఇప్పుడైతే ప్రొఫెసరు గారు నన్ను, "పి.హెచ్.డి. చేయి. ఉద్యోగం వచ్చేలోగా అయిపోతుంది" అంటూ హామీ యిస్తున్నారు. ఆహా మేలో నాకు తొందరగా పి.హెచ్.డి. అయిపోతుందన్న భావానికి మించి ఇప్పట్లో ఉద్యోగం రాదన్న వాస్తవం స్ఫురించింది.

ఉద్యోగ ప్రయత్నాలు తీవ్రంగా చేయాలని ఉన్న ఊళ్ళోనే యూనివర్సిటీ ఉన్నప్పటికీ నేను పి.హెచ్.డి.లో చేరలేదు.

మా వీథిలో కల్పన అనే అమ్మాయుంది. మా యిద్దరిదీ చిన్నప్పటి పరిచయం. ఆమె చిన్నప్పుడు బాగుండేది. ఇప్పుడు చాలా బాగుంది. ఆమె అంటే నాకెంతో యిష్టం. తనకూ నేనంటే యిషమంటుంది.

కల్పన టెన్తుక్లాసు ప్యాసవగానే చదువు మాన్పించి యింట్లో కూర్చోపెట్టి పెళ్ళి సంబంధాలు చూడ్డం మొదలెట్టారు తల్లిదండ్రులు. ఆమె ప్రయివేటుగా చదివి ఇప్పుడు బియ్యే ఆఖరు సంవత్సరంలోకి వచ్చింది. నేను ఏమ్మేలో చేరినప్పుడు నాకామె పట్ల ఉన్న యిష్టం ప్రేమగా మారగా, "మనం పెళ్ళి చేసుకుందాం" అన్నాను నేనామెతో ఒక రోజున.

"పెద్దవాళ్ళకు చెప్పు" అందామె తనకభ్యంతరం లేనట్లు.

"నువ్వు మీ వాళ్ళకు చెప్పకూడదూ?" అన్నాను. ఎంతైనా నేనుమగ పెళ్ళి వారి తరపు కదా!

కల్పన అర్థం చేసుకుని నెమ్మదిగా, "నీ గురించి మా యింట్లో అనుకుంటుంటారు, నీ కుద్యోగం లేదుగా, మా వాళ్ళకు నచ్చ లేదు" అంది.

ఆమాత్రం నేనూ ఊహించగలను. అందుకే, "మీ వాళ్ళ సంగతి నాకెందుకు? నీ సంగతి చెప్పు" అన్నాను. ఆమె నవ్వి ఊరుకుంది.

ఏ ఆడపిల్లయినా ఉద్యోగమున్న భర్తనే కోరుకుంటుందన్న సమాధానం ఆ నవ్వులో నాకు వినిపించింది.

నాకుద్యోగం దొరికే దాకా కల్పనకు పెళ్ళి కుదరకూడదని దేవుణ్ణి ప్రార్థించాను. సులభంగా పేరు తెచ్చుకునే మార్గముంటే దేవుడు కూడా వదులుకోడు కాబట్టి కల్పనకింకా సంబంధం స్థిరపడలేదు.

ఎమ్మే పాసైన ఏణ్ణార్థానికి నా అదృష్టం తిరిగింది.

చిన్నప్పుడు నాన్న వల్ల సాయం పొందిన ఓ ప్రసన్న రాజిప్పుడు కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ కంపెనీలో పెద్ద ఉద్యోగి. ఆయన తలచుకుంటే ఆ కంపెనీలోనే ఎవరికైనా ఉద్యోగాలిప్పించగలడని తెలిసింది. ఎందుకంటే ఆ కంపెనీ ప్రభుత్వానిదే అయినా ఆటానమస్ సంస్థ!

ప్రసన్నరాజు తన గురించి నాన్నకు వ్రాయగానే నాన్న ఆయనకు నా గురించి వ్రాశాడు. బదులుగా ప్రసన్న రాజే మా యింటికొచ్చాడు.

"మీ వాడు ఎమ్మే ప్యాసయ్యాడు. నిజానికి మా కంపెనీలో ఆఫీసరు పోస్టివ్వాలి. కానీ ప్రస్తుతం కాళీ లేవు? ఇప్పట్లో రావు? కూడా! ప్రస్తుతానికి డీలింగ్ అసిస్టెంటు పోస్టు కాళీగా ఉంది. కంపెనీ కొనుగోలంతా డీలింగ్ అసిస్టెంటు ద్వారానే జరుగుతుంది. కంపెనీకి వచ్చే అతిథులకు వసతి సౌకర్యాలు, లోకల్ ట్రిప్పు, రానూ పోనూ ప్రయాణం టికెట్లు అతడే చూడాలి. కంపెనీ నుంచి బయటకు టూర్సు వెళ్ళే వాళ్ళందరికీ ప్రయాణం ఏర్పాట్లతడే చూడాలి. ఒక్క మాటలో చెప్పాలంటే డీలింగ్ అసిస్టెంటు ఆఫీసులో కంటె రోడ్ల మీదే ఎక్కువగా ఉంటాడు. ఇది మీ వాడి అర్హతకు తగ్గ ఉద్యోగం కాదు. మీ వాడి మెంటాలిటీకి సూటవుతుందంటే నేనీ పోస్టు ఇప్పించగలను." అన్నాడు ప్రసన్నరాజు.

ప్రసన్న రాజెంత అమాయకుడు? ఈ పవిత్ర భారతదేశంలో ఉద్యోగం దొరకాలే కానీ దానికి ఛాయిస్ కూడానా?

"తర్వాత ప్రమోషన్ అవకాశాలుం



టాయా?" అన్నాడు నాన్న.

ప్రసన్న రాజు నవ్వి, "ఈ డీలింగు అసిస్టెంటు పనులు చూడ్డానికి మా కంపెనీలో ఓ డిపార్టుమెంటుంది. దాంట్లో ఓ సీనియరాఫీసరు, ఇద్దరు జూనియర్ ఆఫీసర్లు, ఓ అసిస్టెంటు ఉన్నారు. వాళ్ళు తమ ఆఫీసు గది దాటి వెళ్ళడాని కిష్టపడక పోవడం వల్ల ఈ పోస్టును సృష్టించడం జరిగింది తప్ప నిజానికి మా కంపెనీలో వేరే కాళీ లేమీ లేవు. ఈ పోస్టులో ప్రమోషన్ అవకాశాలుండవు. తెలివి తేటలుంటే ఏర్పడిన పరిచయాలనుపయోగించుకుని పలుకుబడి పెంచుకోవచ్చు. చేతిలో డబ్బాడుతుంది. జీతానికి రెండు మూడు రెట్లు మిగుల్చుకోవచ్చు. ఈఉద్యోగంలో డబ్బు సంపాదించగల అవకాశాలే కానీ ప్రమోషన్లుండవు" అన్నాడు.

నాకు అర్థమయింది. ఇది చప్రాసీ లాంటి పోస్టు. మామూలు చప్రాసీ కూడా కాదు. కాళ్ళలో సత్తువ వుండే చప్రాసీ కావాలి. నాన్న వల్ల సాయం పొందిన కారణంగా నాకుద్యోగమిప్పించడానికే ప్రసన్నరాజు ప్రత్యేకించి నా కోసం ఈ పోస్టు సృష్టించి ఉంటాడంటే నేనాశ్చర్యపోను.

నాన్న ఏమైనా అనేలోగానేనా అంగీకారం చెప్పేశాను.

"అయితే మంచి రోజు చూసుకుని వచ్చి చేరు. ఈ అపాయింట్‌మెంటు పూర్తిగా నా చేతుల్లో ఉంది. ఇంటర్వ్యూ కూడా అక్కర్లేదు" అన్నాడు ప్రసన్నరాజు.

నాన్న ప్రసన్న రాజుండగానే క్యాలండరు చూసి ముహూర్తం నిర్ణయించాడు. అదే రోజుకి సరిగ్గా వారం రోజులుంది.

ప్రసన్న రాజు వెళ్ళిపోయాడు.

నేనుత్సాహంగా నా ఉద్యోగం సంగతి కల్పనకు చెప్పాను.

ఆమె నిరుత్సాహంగా, ఈ ఉద్యోగం బాగాలేదు. ఇంతకంటే మంచిది దొరకదా? అంది.

"నీ కోసమే నేనీ ఉద్యోగానికొప్పుకున్నాను" అన్నాను

"ప్రస్తుతం నాకో సంబంధం వచ్చింది. వరుడికి నేను నచ్చాను. అతడిది రాష్ట్ర ప్రభుత్వంలో గుమస్తా ఉద్యోగం. నీ ఉద్యోగం కంటె చాలామంచిది, గౌరవమైనది. ఎటొచ్చీ కట్నం కాస్తఎక్కువని మావాళ్ళాలోచిస్తున్నారు"

"నేనైతే కట్నం తీసుకోనని నీకు తెలుసు......"

"కట్నం సమస్య నాది కాదు. నా పెద్దవాళ్ళది."

"ఇంతకీ నీ అభిప్రాయమేమిటి?" అన్నాను.

"ఏ విషయంలో?"

"ఉద్యోగంలో చేరగానే ఓ సెలవురోజున వచ్చి నాతో తీసుకుని వెళ్ళిపోతాను. వస్తావా?" అనడిగాను.

కల్పన నవ్వింది.

"ఆడపిల్ల క్కావలసింది భర్త అందానికి కూడా మించి అతడి హోదా! ఎందుకంటే అతడి హోదా ఆమె హోదాను పెంచుతుంది" అన్న సమాధానం నా కామె నవ్వులో వినబడింది.

నాలో నిరుత్సాహం బయల్దేరింది. నాకుద్యోగం దొరికినా కల్పన దొరకడం లేదు.

కల్పన దేనిదే నాకు జీవితం శూన్యమనిపిస్తోంది.

కల్పనను నేను నిజంగా ప్రేమిస్తున్నానో లేదో తెలియదు. అసలు ప్రేమమంటే ఏమిటో సరిగ్గా తెలియదు నాకు. కానీ కల్పన నాకు దక్కదంటే మనసు శూన్యమైపోయింది. ఆ విషయానికి నేనెంతగా అప్సెట్టయ్యానంటే ఆ సాయంత్రమే నాకు యాడ్సిడెంటయింది. నేను కారు కింద పడ్డాను. తప్పు పూర్తిగా నాది.

కల్పన గురించిన ఆలోచనలు నన్ను రోడ్డు మీంచి హాస్పిటల్ బెడ్ మీదకు చేర్చాయి. నా ఎడమ కాలుకి బాగా దెబ్బ తగిలింది. నేను బహుశా శాశ్వతంగా కుంటివాణ్ణై పోతాను.

ఈ విషయం తెలియగానే నా గుండె ఆగిపోతుందనిపించింది. కాలు లేకపోతే ప్రసన్నరాజవ్వాలనుకున్న ఉద్యోగానికి నేను పనికిరాను. కల్పన నన్ను శాశ్వతంగా మరిచిపోతుంది.

నేనెంత మంద భాగ్యుణ్ణి?

ఏ రోజన నేనుద్యోగంలో చేరాలనుకున్నానో ఆ రోజునే నా కాలికి ఆపరేషన్ చేయడానికి డాక్టర్లు ముహూర్తం నిర్ణయించారు.

ఆపరేషన్ జయప్రదంగా జరిగింది. డాక్టర్లు నా కాలు తీసి వేయలేదు కానీ ఆ కాలిపై నేను బరువుంచి నడవలేను. నేను శాశ్వతంగా కుంటివాడినై పోయాను.

ఆపరేషన్ అయ్యాక హాస్పిటల్లో నేను పది రోజులున్నాను. డిశ్చార్జి చేయాడానికో రోజు ముందు నన్ను చూడ్డానికి కల్పన వచ్చింది.

ఆమెను చూసి నేను ముఖం తిప్పుకున్నాను.

కల్పన అంటే నాక్కోపం లేదు. ఒకప్పుడు అందం, ఆరోగ్యం, చదువు ఉన్న యువకుడిగా గర్వంగా ఆమె వంక చూసే వాణ్ణి. ఇప్పుడో కుంటివాడిగా ఆమెను చూడాలంటేనే సిగ్గుపడుతున్నాను.

కల్పన నన్ను ప్రేమగా పలకరించింది. అభిమానంగా ఓదార్చింది. నా సుగుణాలను పొగిడింది. నేనంటే ఇప్పటికీ తన కిష్టమేనంది. ఇలాంటి పరిస్థితుల్లో తను నాకు తోడుగా వుండాలంది, ఉంటానంది.

నేనాశ్చర్య పోయాను.

కల్పన నన్ను పెళ్ళి చేసుకుంటుందిట!

"నా మీద జాలిపడుతున్నావు కదూ," అన్నాను బాధగా.

"ప్రేమకు జాలి అని పేరు పెట్టకు" అంది కల్పన.

కల్పన వంటి అందమైన అమ్మాయికి నావంటి కుంటి భర్త! ఈ త్యాగాన్నామె చేయవచ్చు. కానీ నేను భరించగలనా?

"మరి మీ వాళ్ళీ పెళ్ళి కొప్పుకుంటారా?"

"ఎందుకొప్పుకోరు? నువ్విప్పుడాఫీసరువి కదా!"అంది కల్పన.

"అదేమిటి?" అన్నాను తెల్లబోయి.

"అవును. మీ నాన్నగారి స్నేహితుడు ప్రసన్న రాజుగారు నీ విషయం తెలుసుకుని నిన్ననే ఫోన్ చేశారట. ఆయన కంపెనీలో వికలాంగుల కోటాలో ఓ ఆఫీసరు పోస్టు కాళీ ఉందిట. సరైన అర్హతలున్న వ్యక్తి దొరక్క ఆ కోటా రెండేళ్ళుగా భర్తీ కావడం లేదుట. ఆ పోస్టు నీదేనని ఆయన ఫోన్ చేసి మీ నాన్నగారికి హామీ ఇచ్చారు" అంది కల్పన.

దురదృష్టం నా కాలు పోగొట్టింది. ఆ దురదృష్టమే నాకు అందుబాటులో లేని ఉద్యోగాన్నీ, అందదనుకున్న కల్పననూ ఇస్తోంది. అయినా నాకు సంతోషంగా లేదు.

"కల్పనా! నీవు నన్ను కాదు, నా హోదాను పెళ్ళి చేసుకుంటున్నావు కదూ!" అన్నాను.

సాధారణంగా ఇలాంటి ప్రశ్నలకు నవ్వుతో సమాధాన మిచ్చే కల్పన ఈ రోజు మాత్రం, "ఇలాంటి సమయాల్లోనే కదా నిజమైన ప్రేమ బయుట పడేది! నేను నిన్ను మనసారా ప్రేమిస్తున్నాననడానికి మన పెళ్ళే నిదర్శన మవుతుంది" అంది.

ఆమె సమాధానం నాకు నచ్చ లేదు. ఎప్పటిలా నవ్వితేనే బాగుంటుందనిపించింది.

"నా ప్రేమ నీకు సంతోషం కలిగించడం లేదా?" అంది కల్పన నాలో ఏ భావమూ ద్యోతకం కాకపోవడంతో.

బదులుగా నేను నవ్వాను.

మందభాగ్యుణ్ణి కావచ్చు నేను. కానీ ఆ మందభాగ్యమే మందహాసం చేసే అవకాశమిచ్చింది నాకు.

TELUGU JYOTHI IS FIVE YEARS OLD.

—




# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

Century 21.

REALTOR® MLS

ANN CAIAZZO REALTY, INC.
1525 HIGHWAY 1 SOUTH
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

* Buying a home
* Selling a home
* Commercial and Investment Property
* Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

# Krishna M. Vempaty

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including*
*Discrimination, Real Estate, Wills, Estates*
*Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

(201) 821-0873

Located at:
1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

# ఇదో పెళ్ళి కథ

బొలుసు వేంకటేశ్వర్లు

"అసలేం జరిగిందో చెప్పమ్మా!!" అన్నాడు హరిశ్రీ ఎదురుగా నిలబడ్డ కూతరు కవితను చూస్తూ. హరిశ్రీ సినిమా రచయిత. చాలా హిట్ పిక్చర్స్‌కి హరిశ్రీ కథా, మాటలూ రాసాడు.

"ఏమో నాన్నా! ఈ వేళ ప్రాక్టికల్స్ వున్నాయని ఓ గంట ముందు కాలేజీకి వెళ్లాను. లాబ్‌లో ఎవరూ లేరు. నా సీట్లో అలా కళ్లు మూసుకుని కూర్చున్నాను. నా మెడ మీద ఏదో పాకుతున్నట్టు అనిపిస్తే కళ్లు తెరిచి చూసాను. అప్పటికే... ఈయన..." కవిత తన పక్కనే వున్న చవటేశ్వరావుని చూపిస్తూ ఆగి పోయింది.

చవటేశ్వరావు వెకిలిగా నవ్వు తున్నాడు.

"ఏం చేసాడు చెప్పు" దాదాపు అరిచాడు హరిశ్రీ.

"వెనుక నించి వచ్చి ఈ పసుపు తాడుతో నా మెళ్లో మూడు ముళ్లూ వేసేసారు నాన్నా!!"

ఒక్కసారిగా వెళ్లి చవటేశ్వరావ్ చొక్కా పట్టుకున్నాడు హరిశ్రీ. "ఒరేయ్! నిన్ను... నిన్ను..." పూనకం వచ్చినవాడులా ఊగిపోతు న్నాడు హరిశ్రీ.

"ఏం చెయ్యలేరు! ఆవేశపడకండి మాంగారూ! కూర్చోండి చెప్తా! మొన్న విడుదలైన 'పసుపుపగ్గం' సిన్మా కథా, మాటలూ మీరే రాసారా?"

"అవును! అయితే..."

"అచ్చం సినిమా హీరోలాగే చేసాను సార్! దాంట్లో హీరోయిన్‌కి చాలా తలపొగరు. ఎంతగా హీరో ప్రేమించినా ఆమె ప్రేమించదు కదూ?"

"అవును!"

"అప్పుడు హీరో ఏం చేసాడు?"

చవటేశ్వరావ్ ప్రశ్నకి ఆలోచనలోపడ్డాడు హరిశ్రీ.

'...అవును ఆ హీరో ఏం చేసాడు?? ఆ వెధవది ఆ సిన్మా కథ తనకు గుర్తుండి చచ్చేనా?? దాన్తర వాత మళ్లీ అరడజను చిత్రాలకు కథలు తయారుచేసాడతను! ఎవడు ఎల్లాంటి కథకి ఆర్డరిస్తే అల్లాంటి కథను సర్వే చెయ్యడవే తన పని!! ఆ పనికిమాలిన కథల్ని పారాయణం చేస్తూ కూర్చుంటానా?... అయినా వీడెవడు? నా కథల మీద నన్నే ప్రశ్నలు వేస్తు న్నాడు?...'

"ఒరేయ్! నిన్ను పాడిచేస్తా!! అసలు విషయం చెప్పరా!"

"'ఏరా' అన్నా పర్వాలేదు. పెద్ద వారు, పైగా మాంగారు! చెప్తా వినండి. ఆ హీరోయిన్ నిద్రపోతుంటే హీరో పసుపు కొమ్ము కట్టేసి నలుగుర్లోను తన భార్యగా నిరూపించి ఇంటికి పోయి అడ్డమైన చాకిరీ చేయించుకోలేదు?"

"అవునేమో? అయితే..."

"అలాగే నేనూ మీ అమ్మాయిని ప్రేమించాను. పదిసార్లు అడిగాను. వంద సార్లు బతిమాలాను. వెయ్యిసార్లు... పోనీండి... నన్ను ప్రేమించడానికి మీ పిల్ల ఒప్పుకోలేదు. అందుకే మీ పిల్ల నిద్ర పోతుంటే పసుపు తాడు కట్టేసా? మాంగారూ కవిత ఇప్పుడు నా పెళ్లాం. మమ్మల్ని ఆశీర్వదించండి!"

హరిశ్రీకి ఒళ్లు తెలియని కోపం వచ్చింది.

"ఒరే దౌర్భగ్యుడా! మా అమ్మాయ్ నిద్రపోతుంటే తాళి కడతావా? అది పెళ్లా? అది నీ పెళ్లమా? ఒరేయ్ పిచ్చి వెధవా! మళ్లీ మా అమ్మాయి కేసి కన్నెత్తి చూసావో నీ పేగులు ఉతికి ఆరేస్తా. కవితా! పసుపుతాడు తీసి అవతల పడేయ్!"

చవటేశ్వరావ్ సంతోషంగా అన్నాడు. "అచ్చం హీరోయిన్ తండ్రి లాగే అరిచారు సార్. అవే డైలాగులు. అదే యాక్షన్. అహ! నూటయాభై ఒకటో సారి ఆ సిన్మా చూసినట్టుంది సార్ నాకు"

"ఛీ! ఛీ!! నోర్ముయ్ స్కౌండ్రల్!! అమ్మాయ్ కాలేజీ కెళ్లి నిద్రపోవడ మేమిటే నీ దరిద్రం కాల్చా! ఇంకా అలా బొమ్మలా నిలబడతావేం ఆ తాడు తీసి వాడి మొహాన్న కొట్టవేం??"

కవిత కళ్ల నీళ్లు తుడుచుకుంది.

"నాన్నా! నీకో నీతి, నీ ప్రేక్షకులకు ఒక నీతినా? నువ్వే చెప్పావుగా నిప్పు తెలిసి ముట్టుకున్నా, తెలియక ముట్టు కున్నా కాల్తుందని. తాళి తెలిసి కట్టించు కున్నా, తెలియక కట్టించుకున్నా తాళే నని, అది విడదీయలేని బంధమని."

"నా మాటలు నాకే అప్పగిస్తున్నా వుటే. నిన్ను నరికి పోగులు పెడ తాను."

"మీరు నన్నేం చేసినా నాది ఒకటే మాట నాన్నా. నా మొగుడు చవటే!" స్థిరంగా అంది కవిత మెళ్లో పసుపు తాణ్ణి కళ్లకద్దుకుంటూ. హరిశ్రీకి ఏడుపొస్తోంది. ఏదో డబ్బు కోసం, పేరుకోసం, అర్థం పర్థం లేని కథల్ని తయారుచేసి అమ్ము కుని తాను బతుకుతుంటే ఆ కథల్ని నిజవనుకుంటు న్న తన కూతురు నెత్తి మీద రూపాయి పెట్టి పది పైసలకి అమ్ముదావనుకున్నా వెల్లని ఈ దగు ల్బాజీగాణ్ణి మొగుడం టుందా?

"ఒరేయ్ ఇది పెళ్లి కాదురా, పెటాకులు! నిద్దరోతున్న పిల్ల మెళ్లో ఆ పిల్ల ఇష్టా ఇష్టాల్తో నిమిత్తం లేకుండా ఓ పసుపు కొమ్ము కట్టేస్తే అది పెళ్లం అయిపోదురా! పెళ్లికూతురూ పెళ్లి కొడుకూ ఒకర్నొకరు చూసుకోవాలి! నచ్చుకోవాలి!! పెద్దవాళ్లు అంగీకరిం చాలి! అగ్నిసాక్షిగా, వేద మంత్రాల సాక్షిగా అందరి సమక్షంలో..."

"పాండిసార్! భలే చమత్కారంగా మాట్లాడుతారు మీరు." చవటేశ్వరావు నవ్వాపుకోలేకపోతున్నాడు.

హరిశ్రీ కుర్చీని గాల్లో కెత్తాడు "ఏంట్రా! నేను జోక్స్ చెప్తున్నానా. నిన్ను ఇప్పుడే... ఇక్కడే..."

"ఇప్పటికా మాట పదిసార్లు అన్నారు. ఏమీ చెయ్యలేరు. కూర్చోండి. ఇప్పటికే మీ సిన్మా చూసి కాలేజీలో నా ఫ్రెండ్స్ ఓ యాభై మంది పసుపుతాళ్లు జేబుల్లో వేసుకు తిరుగుతున్నారు."

"ఎందుకు"

"ఎందుకేవిటి? నచ్చిన పిల్ల దొరికితే తాలి కట్టేద్దామని"

హరిశ్రీ కుర్చీలో కూలబడి పోయాడు.

"కవితా! మీ నాన్న ఆశీర్వదించేలా లేడు. నీ మెళ్లో పసుపుతాడు కట్టిన నేను ముఖ్యమా! నీ తండ్రి ముఖ్యవో ఆలోచించుకో..." అన్నాడు చవటేశ్వరావు అచ్చం సిన్మా ఫక్కీలో.

కవిత ఏడుస్తూ చవటేశ్వరావుతో బయటికి నడిచింది.

హరిశ్రీ జుట్టు పీక్కున్నాడు. కుర్చీలు విరగ్గొట్టాడు. కాగితాలు చించాడు. కట్టుకున్న గుడ్డలు చింపు కున్నాడు. 'లాభం లేదు! తను రాసిన 'పసుపు పగ్గం' సిన్మా చూసి ఇలా ఎంత మంది అర్థంలేని సెంటి 'మెంటల్' ఊబిలో దిగబడిపోతారో! దీనికి సమాధానంగా మరో కథ రాయాలి, సిన్మా తీయించాలి.'

ఫోన్ అందుకున్నాడు హరిశ్రీ.

"హల్లో ప్రొడ్యూసర్ నిర్భయం గారేనా?"

"........."

"మంచి కథ వుంది సార్! మీకే విన్పించాలి. ప్రత్యేకంగా తయారు చేసాను. ఎప్పుడు రమ్మంటారు?"

"........"

"ఇప్పుడేనా? అయ్యో ఎంత మాట! అక్కర్లేదు సార్! నా కారులో వస్తా."

కారులో వెళుతూనే కథ అల్లేసాడు హరిశ్రీ.

'...హీరోయిన్ ఒంటి మీద స్పృహ (బట్టలు కాదు) లేకుండా పడి వున్న సమయంలో ఒకడు (?) వచ్చి పసుపు కొమ్ము కట్టేస్తాడు. పథ్యం పుచ్చు కున్నాక. ఆమె తన మెళ్లో పసుపు తాడు చూసుకుంటుంది. 'అహ్హహ్హా! నేనే నీ మొగుణ్ణి" అని ఆ తాడు కట్టిన వాడు వస్తాడు. ఆమె వాణ్ణి అరెస్టు చేయిస్తుంది. వాడు జైలు నుంచి పారి పోయొచ్చి యువజన సంఘం పెట్టి ఊళ్లో 'విప్లవం! విప్లవం' అని గావు కేక లేసి మంచి పేరు (?) తెచ్చేసు కుంటూ వుంటాడు. హీరోయిన్‌కూడా వాడికి పోటీగా సంఘసేవ (?) చేస్తూ వుంటుంది. హీరో ఓసారి హీరో యిన్‌ను 'కాపురం చేద్దాం రమ్మని' బలాత్కారం (?) చేస్తూ వుంటాడు. సరిగ్గా అదే సమయానికి హీరోయిన్ బావ అమెరికా (?) నుంచి వచ్చి ఈ దుష్ట హీరోని చిత్తుగా తన్నేస్తాడు. ఈ లోపున కోర్టు తీర్పు కూడా వస్తుంది హీరోయిన్ పెళ్ళి రద్దు చేస్తూ...'

హరిశ్రీ చెప్పిన కథ ప్రొడ్యూసర్‌కి బాగా నచ్చింది. మాటలు కూడా హరిశ్రీ చేతే రాయించాడు. సిన్మా పేరు 'ఇది పెళ్ళా పెటాకులా'.

చిత్రం పూర్తయి విడుదల అయ్యే సరికి ఆరేడు నెలలు పట్టింది. విడు దల అయిన నాటి నుంచి రికార్డులు బద్దలు కొట్టేస్తోంది.

చవటేశ్వరావు — కవితని తీసుకుని మళ్లీ హరిశ్రీ దగ్గరికి వచ్చాడు.

"మీరు రాసిన 'ఇది పెళ్ళా పెటా కులా' చూసాను సార్. మీరు చెప్పింది రైటే. ఇప్పుడు ఆలోచిస్తుంటే మా పెళ్లి పెళ్లి కాదనిపిస్తోంది. ఇదిగో సార్ మీ అమ్మాయ్ జాగ్రత్తగా చూస్కోండి. వస్తా!!" చవటేశ్వరావ్ వెళ్లిపోయాడు.

కవితకిప్పుడు అయిదో నెల గర్భం.

హరిశ్రీ... పాపం... కాగితాలు... కలాలూ... అన్నీ... వీథిలోకి విసిరేస్తు న్నాడు.

ఏం? ఇంక కథలు రాయడా??

# The Fastest Way For Your Savings To Grow...

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

## INTERNATIONAL FUND FOR HIGHER EDUCATION

TAX-EXEMPT I.D # 38-2305676

19940 IMPERIAL HIGHWAY, REDFORD, MI 48240.

ఆంధ్రరాష్ట్రం లోని మన గ్రామాల్లోని కొంతమంది బీద విద్యార్థులకు చేయూతగా పై సంస్థ శ్రీ జాష్టి వెంకటేశ్వర్లు (FORMER JV of A.C. College, Guntur) గారిచే స్థాపించబడినది. గత ఆరు, ఏడు సంవత్సరాలలో దాదాపు ఎనిమిది వందల మంది బీద విద్యార్థులకు ఐదు వందల రూపాయలకు తగ్గకుండా సహాయం అందజేశారు.

ప్రస్తుతం ప్రతి సంవత్సరం 170 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రు.500 నుండి రు. 1500 వరకు ఇవ్వగల స్థితిలో ఉన్నారు. దాదాపు $90,000 మూలనిధిపై వచ్చే ఆదాయం ఈ విధంగా ఖర్చుపెట్టబడుచున్నది. ఈ మూలధనం USA లోనే ఒక కమిటీ ఆధ్వర్యంలో INVEST చేయబడియున్నది.

మీ మీ గ్రామాల్లోని బీద విద్యార్థులకు గానీ, గ్రంథాలయాలకు గానీ పాఠశాలావసరాలకు గానీ, ప్రతి సంవత్సరము కొంత నిక్షిప్తమైన సహాయం ఏర్పాటు చేయదలచుకున్నవారు సభ్యులుగా చేరవచ్చును. మీ TAX EXEMPT విరాళంలో 10% ప్రతి సంవత్సరం అందజేయబడును. ఈ ఏర్పాటు [illegible]కు మీ మీ గ్రామాలలోని మీరు నిర్ణయించిన పెద్దలతో ఉత్తర ప్రత్యుత్తరాలు EXECUTIVE COMMITTEE జరుపగలదు. ప్రస్తుతం శ్రీ జాష్టి వేంకటేశ్వర్లు గారు ఇందుకు బాధ్యులు. (313) 538-5211

మన గ్రామీణ ప్రాంతాల్లోని ఈ విధమైన అవసరాలకు సహాయం చేయగల్గిన స్థితిలో ఎందరమో ఉన్నామని మా ఉద్దేశ్యము. మీరంతా అనేకవిధాలుగా సహాయం అందిస్తూ ఉండవచ్చును. అయినా ఈ సంస్థకు కూడా చేయూతనిచ్చి ఆంధ్రరాష్ట్రంలోనూ, USA లోనూ తెలుగు వారికి ఉపయోగపడే ఒక వ్యవస్థగా చేయాలని మా విజ్ఞప్తి.

— MEMBERS OF THE EXEC. COMMITTEE)
EDUCATIONAL DEVELOPMENT FUND)

---

We are happy to inform you that our life-member and writer **SMT. VIJAYALAKSHMI RAMAKRISHNAN** nee (Unnava Vijayalakshmi) of Rapid City, SD has been inducted into the prestigeous Annie D. Tallent Club. Smt. Vijayalakshmi has already received the Presidential Award for Excellence in Science and Math. TFAS congratualtes her

---

బమ్మెర పోతనామాత్యుని పద్యమునకు డా. సి. నారాయణ రెడ్డి గారి కమనీయ వ్యాఖ్య ....“మందార మకరందము”నుండి

కాననివాని నూతగొని
కాననివాఁడు విశిష్టవస్తువుల్
గాననిభంగిఁ గర్మములు
గైకొని కొందఱు కర్మబద్ధులై
కానరు విష్ణుఁ; గొంద ఱటఁ
గందు రకించిన వైష్ణవాంఘ్రి సం
స్థానరజోఽభిషిక్తు లగు
సంహృతకర్ములు దానవేశ్వరా!

విష్ణువు సర్వాత్ముడు. జీవులు కర్మబద్ధులు. వెలుతురులో ఉన్నా చీకటిలోనే ఉంటారు. చూస్తున్నా మనుకుంటున్నా చూడలేని స్థితిలో ఉంటారు. ‘కానని’ అనే మాటను మూడు నాలుగుసార్లు ప్రయోగించి ఆ జీవుల అంధతను అజ్ఞతను నొక్కిచెప్పినాడు పోతన్న. మరికొంద రున్నారు. వారు ఈ కొందరివంటివారు కారు. సంహృతకర్ములు. భాగవతుల పాదధూళితో పునీతు లైనవారు. వారే విష్ణువును కనగలిగేవారు. కర్మబద్ధులకు విముక్తకర్ములకు ఉన్న భేదాన్ని తేటమాటలలో తెలివినపద్య మిది.

## An Appeal from Ranganatha Seva Samithi

Sri Ranganatha Seva Samithi is a registered, not-for-profit, tax exempt organization with the sole idea of promoting BHAKTI and help people to attain salvation-Sarupy, Sayujya & Samipya Moksha. During 1988 we conducted more than 50 prayer meetings and satsangams, many Satyanarayana poojas and kalyana utsavams. We did Bhagavata Saptaham and Bhagavadgita Discourses. We are now running a small temple at 23 Phyllis Drive, Pomona, NY 10970 with the Utsava Murtys of LORD RANGANATHA, MAHALAKSHMI, GODA DEVI, SRIDEVI AND BHOODEVI. The Pranapratishta was performed at Srirangam in the Holy sannidhi of our jeers. In the proposed temple the poojas will be performed in the pure vedic saranagati prapatti marga. May we request your generous support by becoming DHARMAKARTHAS, LIFE MEMBERS ($1116 in one or 10 installments), ANNUAL MEMBES ($108) which will entitle you for special ARCHANS, ABHISEKHAMS AND PRASADA VITARANA on any day of the year of your choice. If you have any questions, please call Dr. Kanumalla (914) 354-1687, Dr. P.S. Rao (914) 624-8393, Dr. Hemalatha (516) 997-2242 or Dr. Tummala (718) 886-4493. You are welcome to participate in the satsangams being conducted every week.

Sincerely, Venkat N. Kanumalla for Directors.

---

## ఉత్తర అమెరికా తెలుగు సంఘానికి
### పురజనుల ప్రాథమిక సూత్రాలు

1. **వార్తా వితరణను ఎక్కువ చేయాలి**: ప్రస్తుతం త్రైమాసికంగా వెలువడుచున్న "తానా పత్రిక"ను 1990 కంతా మాసపత్రిక కావాలి. సకాలంలో వార్తలనందజేయగలగాలి.
2. **యువత కార్యక్రమములు**: యువజనులకు మన సంస్కృతి నందించడం ముఖ్యం. ఆంధ్రప్రదేశ్, అమెరికా యువజనుల మధ్య వారధి నెలకొల్పి పరస్పర పర్యటనలు, సాంస్కృతిక బృంద ఏర్పాటులు మొదలయినవి ఏర్పాటు చేయటం, Ms TELUGU-AMERICA, MR. TELUGU-AMERICA వంటి PAGEANTS ను నిర్వహించడం కూడా ఇందులో ఒక భాగం.
3. **మనో వికాస పథకాలు**: తెలుగు వారి సామాజిక, సామాహిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వేదాంతిక, భావోద్రేక విలువలను పెంపొందించుటకు, చర్చించుటకు తగు వసతులను సమకూర్చడం, — విద్యార్థులకు సహాయం చేయటం.. ..

...... ఇంకా ఎన్నో ..... (వచ్చేనెల)

పై సూత్రాలను పాటించుటకు, ఆచరించుటకు

**శ్రీ నల్లమోతు సత్యనారాయణ గారు**

(TANA PRESIDENTIAL CANDIDATE, 1989-91)

ప్రయత్నిస్తారు.

(INSERTED BY COMMITTEE FOR ELECTION OF NALLAMOTHU SATYANARAYANA FOR TANA PRESIDENT)

**మధురానగరంలో జయంతసేన అభిజాత్య సంపన్నుడైన ఒక శిల్పాచార్యుని కూతురు. ఆమె అందచందాల గురించి కర్ణాకర్ణిగా విని రాజుగారు మోజు పడ్డారు.**

ఆమె నాట్య విద్య నైపుణ్యమును సాకు చేసుకుని ఆమెను రాజనర్తకిని చేస్తామన్నారు. తండ్రీ కూతుళ్ళు నిరాకరించారు. కనీసం కొలువులో తన కళ్ళముందొకసారి గజ్జె కట్టమని కోరుకున్నాడు రాజు.

మీనాక్షిదేవి ఆలయంలో మాత్రమే రాజ సమక్షంలో నాట్యం చేయడానికి ఒప్పుకున్నది జయంతిసేన. వెంట వారి పరివారము వస్తే రావచ్చును కాని ఎవరూ తన కంట పడకూడదని కట్టడి చేసింది.

ఆ సమయంలో స్తంభాలకు కళ్ళు వచ్చినట్టు చూస్తున్నారు మంత్రి, దళవాయి, ఆస్థాన కవి విశాఖదత్తుడూ మొదలైనవారు చాటుగా. ఆమెకు వాళ్ళెవరూ కన్పించ లేదు కాని నాట్యం చేస్తున్న తన్ను చూపులతో నగ్న పరుస్తున్న రాజశిల్పి స్కందనాగుని మీద ఆమె చూపులు లగ్నమైనాయి. నాట్యాంతమందు మహారాణి తన బహుమానంగా ఆమెనొక ముద్దు పెట్టుకున్నది. (ఆ తరువాత అంతఃపురంలో రాణిగారిని గట్టిగా ముద్దెట్టుకున్నారు రాజుగారు)

మంత్రిగారామెను కామించారు. దళవాయి తన్ను వివాహం చేసుకోమని బలవంతపెట్టేడు. వారి కోరికలు నిరాకరించిందామె. విశాఖదత్తుడు తనపై వ్రాసిన పద్యాలను మాత్రం స్వీకరించింది. మంత్రి, దళవాయి ఆమెపై పగబూని వున్నారు. వాళ్ళు పూనుకొని పుణ్యం కట్టుకోవడం వల్ల స్కందనాగుని ఉద్యోగం వూడిపోయింది. అయితే హాయిగా ఆమె ప్రేమ సామ్రాజ్యాన్నేలుతున్నాడాయనే. ఆమె గర్భవతి అయిందని తెలుసుకుని వారిద్దరికి వివాహం జరిపించదలుచుకున్నాడు ఆమె తండ్రి. అంతలో ఒకనాడు మంత్రి, దళవాయి కలిసి కుట్రచేసి అర్ధరాత్రి నిద్రా భద్రితమైన ఆమెను రహస్యంగా తమ మనుషుల చేత చోళసీమకు తరలించి ముద్దు పెట్టుకుంటున్న జయంతసేనను చూశాడు స్కందనాగుడు. ఒక వంక తనవైపు కోరచూపులు ప్రసరిస్తున్నదామె. ఆమెను పలుకరిద్దామని సమీపించేసరికి ఒక వృద్ధుడు వచ్చి ఆమెను లోపలికి తీసుకుపోయాడు. ఆ ఇంటి ముంగిటికి పలుతడవలు వచ్చాడు స్కందనాగుడు. వేసిన తలుపులు మూసుకునే వుంటున్నాయి. వేచివేచి వేసారిపోయాడు. ముసిముసి నవ్వులు నవ్వుతున్న పసిపాపను ముద్దుపెట్టుకుంటూ తన్ను ఓరగా చూస్తూవున్న ఆ చిన్నారి తల్లి జయంతిసేన మనోజ్ఞమూర్తి అతడి హృదయానికి హత్తుకుపోయింది. వెర్రివాడిలా వెనుదిరిగిపోయాడు.

మన్నారుగుడికి సమీపాన దక్షిణ ద్వారక అను పేరుతో అలరారుతూ వున్న చంపకారణ్యంలో ఒక వివిక్త ప్రదేశంలో హరిద్రా నదీతీరంలో అతడొక మహత్తర శిల్ప సృష్టికి మహా సంకల్పం చేశాడు. అతని కించుక దూరంలో తంజావూరి శిల్పులు పనిచేస్తున్నారు. వారి ఉలి చప్పుళ్ళు మన్నారుగుడి నేలమాన్యాలలో ప్రతిధ్వనిస్తున్నాయి కాని స్కందనాగుని చెవిని పడలేదు. కొన్నాళ్ళక్కడ ఒక సమగ్ర మనోజ్ఞమైన శిల్పకళా సరభితమైన ఒక శిలా విగ్రహం వెలసింది. ముద్దుబిడ్డ ముఖబింబాన్ని చుంబిస్తూ వున్న ఒక లోకోత్తర సుందర స్త్రీ మూర్తి. ఆ శిల్పంలో చిత్రమేమంటే చూచేవారికామె చూపులు తమ వంక, బిడ్డ వంక సమానంగా ప్రసరిస్తున్నట్టనిపిస్తాయి. ఇది యొక జీవుడి విగ్రహం. ప్రతిష్ఠలేని విగ్రహం. అందులో ప్రాణకళ ప్రతిష్ఠించి ప్రతి ప్రేక్షక

మన్నారుగుడి ఊళ్ళోకి బయలుదేరాడు. కాని పాపం ఇతడూరు చేరుకునేసరికే ఆమె ఏ అప్సరలోకానికో మళ్ళిపోయింది. వీథి చావడిలో పరామర్శ చేయవచ్చిన వారితో ఆమె గుణగణాలను తన స్తోత్ర పాఠాలతో గుణకారం చేస్తున్నాడు మాగధ శిఖామణి మన్నారయ్య.

మతిపోయిన స్కందనాగుడు మళ్ళా ఆ విగ్రహం దగ్గరికి వెళ్ళడానికి మనస్కరించక రాజమన్నారు దేవళం సమీపంలో పిచ్చివాడిలా తిరుగుతూ రోజులు వెళ్ళబుచ్చుతున్నాడు. అల్లా వారాలు, మాసాలు దొర్లిపోతున్నాయి. రాజగోపాలస్వామి ఆలయానికి వచ్చిపోయే జనం ఆబాల గోపాలమూ తన శిల్పం గురించి చాలా గొప్పగా చెప్పకోవడం విన్నాడు. ఉప్పొంగిపోయాడు. అది మన్నారయ్య భార్యదని కూడా అందరూ గుర్తించినట్టు గ్రహించాడు. అయితే అందులో ఒక అపశ్రుతి వినిపించి అతని మనస్సు చివుక్కుమన్నది. ఆ విగ్రహాన్నెవరో విరగొట్టేరని విన్నాడు. మళ్ళా పోవడానికి మతిలేదాయె. శోకశక్తి మాత్రం కావలసినంత వున్నది. ఆ శోకాగ్నిలో అతని గుండె గుగ్గిలమైపోయింది. ఆ ఘోరం మన్నారయ్య చేసిందేనని నిశ్చయించుకున్నాడు. అతని ఊహలప్పుడే మన్నారయ్య ప్రాణాల్ని తోడేస్తున్నాయి. సుత్తి తీసుకుని బయలుదేరాడు. మన్నారయ్య ఇంటి దగ్గర లేడు. హతాశుడై తిన్నగా చంపకారణ్యం వేపు నడిచాడు.

అక్కడ విరిగిన విగ్రహం మీద హరిద్రా తరంగిణీ ప్రసూతములైన పవనాంకురాలకు రాలిపడిన చంపక ప్రసూనాలతో ఆ పరిసరమంతా వరదేవత మందిరంలా ఒక్కొక్క కాంచనకోరక్క మా సౌందర్య దేవతకెత్తిన ఒక్కొక్క దీప కళికలా రాణిస్తూ వున్నాయి. ఆ విగ్రహాన్నెవరో బలవంతంగా పాడుచేసినట్టు కాళ్ళు, వేళ్ళు, ముక్కు, చెవి పెచ్చులూడిపోయాయి. ఆ విగ్రహ భంగిమను, అందాన్ని అచ్చుబోసిన వామపాదం మోకాలి దాక తెగిపోయి విధురంగా, వికారంగా వున్నది. అయితే తల్లీబిడ్డల తనువులు వేరుపడలేదు. ఆ ముద్దులమూట, గట్టే చుంబన ముద్ర ఆ సాకూత మనోజ్ఞమైన ఆ



# అంతర్యాలు-అనుబంధాలు

అక్కడ దళవాయికి బంధువైన మన్నారయ్య అనే ఒక వృద్ధ విధుర మానవునికి బలవంతంగా కట్టబెట్టి పెళ్ళి జరిపించారు. ఆ రాత్రి శిల్పాచార్యుని ఇల్లు తగలబెట్టించారు. ఆయన మంటలలో చిక్కుకుని మరణించాడు. ఆమె కూడా మరణించిందనే వదంతి లేవదీశారు. స్కందనాగుడు విరక్తుడై తీర్థయాత్రలు సేవిస్తున్నాడు.

ఒకనాడు అనుకోకుండా హఠాత్తుగా మన్నారుగుడి గ్రామంలో ఒక ఇంటిలో చంకనున్న చంటిపాపను హృదయాన్నీ దానికొక మందిరంగా చేశాడా మహాశిల్పి.

అనుకున్న తీరులో ఆ విగ్రహం పూర్తి అయేసరికి తన జన్మ తరించిపోయినట్టుగా భావించాడు స్కందనాగుడు. ఇక లోకంలో తన కొక్క కోరిక మిగిలివున్నది. తగిన వ్యక్తి ఒకరు దానిని చూసి మెచ్చుకుంటే చాలు, తన కృషికది కృతార్థతగా సంభావించి హాయిగా కళ్ళు మూయాలనుకున్నాడు. ఆ అర్హత జయంతసేనకే వుందని, తన కోరికను కాదనలేరనే కొండంత ఆశతో

కేకరాక్షులూ అలాగే వున్నాయి. ఆ విగ్రహమింకా మనసులో కూడా చూడగలవారి చూపులను హరిస్తూనే వుంది.

ఆ విగ్రహ సన్నిధానంలో ఒక చంపక వృక్షచ్ఛాయలో చేతిలో పువ్వులు పట్టుకుని పూజారిలా కూచునివున్నాడు మన్నారయ్య. అతని చేతిలో ఏదో శ్రీ తాళపత్రం వున్నది. దానివేపు చూస్తూ కూనిరాగం తీస్తూ ఏదో చదువుతూ వున్నాడతడు. విధుర విగ్రహము నెదుట



అంబా రాతికేసి ఒళ్లు రాసుకుంటున్న ఆవు పిలుపు. చిన్న దూడ, పెద్ద దూడ మోరలెత్తి తిరిగి దించేసుకున్నాయి. గడ్డి మెయ్యడంలోనే వాటి ధ్యాస.

ఇక నెమరు వేసుకోవడమే తరువాయి.

ఆవు వట్టిపోయింది. చిన్న దూడకి ఇంక తల్లి పాలు అవసరం లేదు.

చలమయ్య కిటికీ ఊచలు పట్టుకుని గుంజుతున్నాడు.

రోజుకి రెండు సార్లయినా ఆవుల సాలలోకి వెళ్లే

అతను అటువైపు కాలు పెట్ట

వుంది.

ఇల్లు కట్టే నాలుగు పై

ఉద్యోగం నుండి విరమణ పొ

ఉత్తివయ్యాయి.

కొడుకులు దగ్గరికి రార

కొరడం లేదు.

సరిగ్గా పెద్దావు ఈనినప్ప

ఇప్పటి చిన్నావు పుట్టినప్పు

మధుర గీతి. స్కందనాగుడతనిని సమీపించాడు. అదేమిటని ప్రశ్నించాడు. ''ఇది మధురానగర మహాకవి విశాఖ దత్తుని కృతి. నువ్వు చూడవలసిందే'' అంటూ ఆ పత్రం అతని చేతిలో పెట్టేడు ఆ కృతి.



స్కంధనాగుడతనిని సమీపించాడు.

''నిన్ను చంపినా పాపం లేదు'' అని సుత్తి తీశాడు.

''చంపు. నన్ను చంపితే నీకు పాపం వస్తుందో రాదో చెప్పలేనుకాని లోకానికి మాత్రం లోటురాదు. చావడం చేతగాకే ఇలా మొరడులా బతికి వున్నాను. నాకు రాకుండా ఆ మాయదారి చావు దానికి వచ్చింది'' అని కన్నీరొత్తుకుని ''ఇదిగో ఈ గ్రంథాన్ని మాత్రం భద్ర పరుచు. ఇది నీది! విశాఖదత్తుని మహాకావ్యం. పాపం ఆయనా నీ కోవలోని మనిషే. మహానుభావుడు'' అని మనసు దోసిట్లో పెట్టి గ్రంథాన్నందించాడు మన్నారయ్య.

అందుకున్నాడు స్కందనాగుడు.

గ్రంథం పేరు ''జయంతసేన''.

అందులో అప్పుడే మన్నారయ్య చదివిన పద్య మేమిటా అని పరిశీలించాడు.

''కన్ను కాదు నా యెద కాన్పు
కవిత సాక్షి
వలచితిని, విఫలుడనైతి, చింత లేదు –
నీ వలచిన, నివ్వలచిన తావుగాక
చిక్కితి వదెక్కడో అదే చింత నాకు''

పద్యం చదివి ఒక వేడి నిట్టూర్పు విడిచాడు.

పాపం 'అదెక్కడో' అని చింతించాడు మహాకవి.. అది అలా దౌర్భాగ్యుడైన మన్నారయ్య కొంపే అని ఆయనకేం తెలుసు?'' అని మళ్ళా కన్నీరు నింపాడు మన్నారయ్య.

చేతిలోని సుత్తిని జారిన గుండెలా విడిచి నది వేపు చరచరా నడుస్తున్నాడు స్కందనాగుడు. అతడేదో అఘాయిత్యం తలపెట్టేడని వెంటబడ్డాడు మన్నారయ్య.

అతడు నదిలో సుడిగుండా లెక్కువగా వున్న తావుకు చేరి ఇక దూకబోతున్నాడు, మన్నారయ్య చేయి పట్టుకున్నాడు.

''చచ్చి ఏమి సాధిస్తావు?''

''బతికి ఏమి సాధించాలి గనుక. నా జయంతసేన నాకు దక్కలేదు. కనీసం నా చేతితో నేను నిర్మించుకున్న ఆమె విగ్రహమైనా నాకు దక్కింది కాదు. విగ్రహం పూర్తి అయినప్పుడే ఈ పని చేసి వుండవలసింది. విధి నెత్తిని మొత్తి ఈ వికారం నా కళ్ళతోనే నేను చూసుకోవాలని సంకల్పించింది. చూసుకుని ఇంకా ఎలా బతకను. విగ్రహ రూపంలో కూడా నా జయంతసేన వికారంగా వుండడం నేను సహించలేను. మళ్ళా మరో

## యస్వీ జోగారావు

విగ్రహం నిర్మించే శక్తి ఉడిగిపోయింది. నా హృదయేశ్వరిని హరించి హాయిగా చావడానికి కూడా అనుమతి ఇవ్వవా మన్నారయ్యా'' అని చేతులు జోడించాడు స్కందనాగుడు.

మన్నారయ్యకేమనడానికి పాలుపోలేదు. కాని కంట తడిపెట్టించిన శోకమే అతని కంఠానికి కొంత శక్తి ప్రసాదించింది. ''జయంతసేన పోయినప్పుడు కూడా నేను కంటతడి పెట్టలేదు. నిజానికామె వేదనా విముక్తికొక మార్గమేర్పడిందని సంతోషించాను కాని నువ్వెవరో నాకు తెలీదు. నేను కావాలని ఈ పెళ్ళి చేసుకోలేదు. అదంతా నీ బతుకు చదరంగంలో విధి వేసిన ఎత్తు. నన్నొక పావుగా వినియోగించుకున్నాడంతే. నీ మనసు కుదుట పడడం కోసం నేను చేయని తప్పుకు క్షమాపణ వేడుకుంటున్నాను. క్షమించు. నువ్వేదో మనోశిల్పివని కాదు నీ మీద నా గౌరవం. నా జయంత సేన ప్రియుడివని. రచించగలిగితే ఆమె కలవరింతలన్నీ చక్కని కావ్య ఖండాలవుతాయి. ఆ ఖండ కళా సామ్రాజ్యాని కధినేతవైన నిన్ను చూడగలిగాననే ఒక తృప్తి నాకున్నది'' అని చెబుతున్న మన్నారయ్య ఆర్ద్ర నయనాలలోకి తన నిద్రా దరిద్రాణ నిమీలితలోచనాలతో దీనంగా చూశాడు స్కందనాగుడు.

''నిన్ను చంపాలనుకున్న పాపానికి నిష్కృతిగానైనా నన్ను చావనివ్వు మన్నారయ్యా'' అని ప్రాధేయపడ్డాడు. మరి నివారించడానికి గత్యంతరం కనిపించలేదు మన్నారయ్యకు.

''మరి నీ బిడ్డ నొకసారి కళ్ళారా చూసుకోవా?'' అన్నాడు.

''నా బిడ్డను నాకిస్తావా మన్నారయ్యా'' అని ఆశతో.

ఒక నూతనావేశంతో మన్నారయ్య నూపేశాడు స్కందనాగుడు.

''ఇస్తాను. ఎందుకివ్వను. విశాఖనాగుడు నీ సొత్తు.''

''విశాఖనాగుడా!'' అని విస్తుపోయాడు శిల్పి.

''అవును. ఆమె చేసుకున్న నామకరణమే. అన్నట్టు ఈ కావ్యం నీ కంకితమైనదనే విషయం గుర్తించావు కదూ'' అని మళ్ళీ ''మరి నీ బిడ్డను కూడా నీలాగ ఒక మహాశిల్పిని చేసి నీ జన్మ సార్థకం చేసుకో'' అని హెచ్చరించాడు మన్నారయ్య.

దూరంగా రాజగోపాలస్వామి గుడిలో గంట మోగింది. హరిద్రానది నుంచి హాయిగా చల్లగాలి వీచింది. చంపకవనం కంపనం పొందింది. విరిసిన పువ్వులు జలజలా రాలేయి. పరిసరమంతా పరమ సురభితమైనది.

---

...ంటే పెద్ద కారణమే

... వెనకేసిన అతను
... తరువాత చేతులు

... తండ్రి నుండి ఏమీ

...ు అంటే పెద్ద దూడ,
... పెద్ద కొడుకు హరీశ్ పుట్టాడు.

ఏపుగా ఆవు పెయ్య పుడితే హరీశ్ ఎండుగా పుట్టాడనుకున్నారు.

కొడుకుకి తండ్రి చేసిన సేవ ఇంతా అంతా కాదు. డబ్బు బాగా ఖర్చు చెయ్యాల్సొచ్చింది మందులకోసం, ప్రత్యేకించిన ఆహారం కోసం.

రెండవ వాడు గిరీశ్ పుష్టిగా పుట్టి తల్లికి చుక్కలు చూపించాడు.

''నాన్నా! ఇటువైపు వాటా నాది. అటువైపు వాటా తమ్ముడిది.''

''మా భార్యల నగలు మావి. మీ సంగతి మాకు తెలీదు. ముసలి ఆవుని ఏం చేసుకుంటారో? అది మాకు అక్కర్లేదు.''

అన్నదమ్ములిద్దరు చెప్పేశారు నిక్కచ్చిగా. తల్లి నగలు కూతురు పెళ్ళికి పెట్టగా మిగిలింది పుస్తెల తాడు ఒక్కటే చలమయ్య భార్యకి.

చలమయ్య ఆవు కూడా మేస్తున్నది.

కడుపులో ఎంత దాచుకోగలిగితే అది దాని సంపద.

బయటి గడ్డి ఇంక తనది కాదని దానికి తెలుసు.

మరైతే కనీసం ఒక పూట భోజనం ఉంచుకునేందుకు కడుపులో మరొక సంచి లేకపోయింది చలమయ్యకి.

—శింగిసెట్టి సంజీవరావు

# ఆ పాట

**డాక్టర్ జయా నాగరాజ్**




హాయిగా ఎక్కడి నుంచో చక్కని పాట వినిపిస్తూ వున్నది. ఆ సంధ్యా రాగంలో ఆ చల్లటి మలయానిల రాగ డోలికలలో తేలిపోతున్నదా గాన సుధా రసం.

మునిసిపాలిటీ దీపం కింద ఆ దుమ్ములో, దుమ్ముకొట్టుకున్న బట్టలతో పాలిపోయిన ముఖంతో శుష్కించిన దేహంతో కూర్చుండి పక్కన వున్న మురుగు కాలవలో నుంచి ఎగిరి వచ్చి గోలగా పాడుతున్న దోమల పాటలతో పోటీ పడుతూ గొంతెత్తి పాడుతున్నాడు ఒక తొమ్మిదేళ్ల అనామకుడు. ఆ పాటకు వీణగాని, మృదంగంగాని శృతిగా ఎవ్వరూ మీటడం లేదు. ఆ గాయకుని ముందు ఎవ్వరూ తన్మయత్వంతో కూర్చుని తలలు పంకించడం లేదు. ఎవ్వరూ కూడా ఆ పసిగాయకుని వేదికమీద కూర్చోబెట్టి పుష్పాలంకృతుని జేసి కరతాళ ధ్వనులతో అతని కీర్తిని నలుదెసల చాటడం లేదు. సువర్ణ పతకా లివ్వడంలేదు. కనీసం ఏ సినిమా దర్శకుడి కంట కూడా పడలేదీ పసికందు... కొసకు "బీదవారిని ఆదుకుంటాం..." అని అరిచే ఏ సంఘసేవకులనుగాని ఏ ప్రజా నాయకులనుగాని ఆకర్షించలేకపోయాడు. ఆ దుమ్ము రోడ్డే తన వేదికగా, చేతిలోని చిరతలే శృతిగా, దారిని పోయే వారే సభికులుగా ఎంచుకొని పాట సాగిస్తున్నాడు అప్పన్న. కొందరు నిమిషం ఆగి పాట విని తోచింది వేసి పోతున్నారు. మరి కొందరాగి "నీకు సినిమా పాటలు వచ్చా... డిస్కో సంగీతం వచ్చా?" అని అడిగి "రావు భక్తిపాటలు మాత్రమే" అనే జవాబు రాగానే "అదెవరికి కావాలి చెత్త!" అని అనుకుంటూ పోతున్నారు. మరి కొందరు ఏదో మహాకార్యం మునిగిపోతున్నట్లు చకచకా ఆ పిల్లవానిని దాటుకొని పోతున్నారు. "ఇదో రకం ముష్టి" అనే వారు కొందరు. "పసి పిల్లలను కాపాడాలి. పనిలో పెట్టరాదు" అని సూక్తులు చెప్తూనే, "ఏదైనా పనిచూచుకోరాదూ" అని వుచిత సలహా యిచ్చేవారు మరి కొందరు....

మెల్లిగా చీకటి పడింది. అప్పన్న లేచి తన సంపాదన లెక్క చూచుకున్నాడు. ఒక రూపాయికి యింకా తక్కువే! అయినా పాటలు వినడానికిగాని, బీదలను ఆదుకోవడానికి గాని ఈనాడు ఎవ్వరికీ తీరిక, ఓపిక వున్నాయి గనుక! ఒక్క నిట్టూర్పుతో యింటిదారి పట్టాడు.

అది ఒక పూరికొంప. సగానికి పైగా తాటియాకులు ఎగిరిపోయి వున్నాయి. ఆ జీర్ణ కుటీరంలో సందె చీకట్లు బాగా అలుముకున్న ఆ ప్రదేశంలో నులకలు తెగిన మంచంలో చినిగి పీలికలై వాసన కొడుతున్న బట్టల మధ్య ఆయాసంతో దగ్గుతూ కొడుకుకోసం ఎదురు చూస్తున్నది రామి. దుమ్ము, మురికి... పగిలిన కుండలు... దాని చుట్టూ తిరుగుతున్న బక్కచిక్కిన కుక్కలు... మొండి మొలలతో వేళ్లు చీకుతూ శూన్యంలోకి చూస్తున్న పిల్లలు, తాగి వూగుతూ అల్లరి చేస్తున్న మరికొందరు ఆ ప్రదేశ ప్రగతిని చాటి



చెప్పుతున్నారు.

మెల్లిగా తడికె తెరచిన చప్పుడు. "ఎవ్వరు.. అప్పిగా..." అని చాలా హీన స్వరంతో అడిగింది రామి. తల్లి మాటకు "నేనేనమ్మా" అన్నాడు తన విచారాన్ని, బడలికను దిగమింగుతూ. "అన్నయ్యే..." అని అంటూ ఆరేళ్ల పాప వచ్చి అప్పన్నను తన చిట్టి చేతులతో పెనవేసుకుంది. జీవితపు ఆఖరి అంచుల మీద వున్న ఆముదం దీపాన్ని వెలిగించి తల్లి మంచం దగ్గరకు వచ్చి కూర్చున్నాడు. ఆ మసక వెలుగులో ఎండకు వడిలిపోయి మాడిపోయిన కొడుకు ముఖం చూచింది రామి. మెల్లిగా అప్పన్న బుగ్గలు నిమిరింది. ఆ చిన్న కుటుంబ భారమంతా అప్పన్నదే! కొన్ని నెలలుగా రోగంతో తీసుకుంటున్న రామి ఏమీ పని చేయలేని అవస్థ. ఆ యింటికి తను పెద్ద. కాని తల్లి చేతులలో పసిపిల్లవాడై పోయాడు. తల్లి హృదయం మీద తలవాల్చి ఆ రోజు తను పడిన శ్రమ మరిచాడు. అప్రయత్నంగా అతని కండ్లలో నీరు తిరిగింది. ఆ చిన్న మెదడులో పెద్ద పెద్ద ఆలోచనలు...'తన సంపాదన ఆ రోజుకు రూపాయి... దీనితో ముగ్గురు బతకాలి. రోజంతా పాట పాడడం, దగ్గరలో వున్న కొట్టువాడికి సహాయ పడడం! అన్ని చేసినా తన సంపాదన రూపాయే! తల్లికి జబ్బు. మంచి మందు, తిండి యివ్వగలిగితే బాగుపడవచ్చు. అమ్మ బాగుపడితే మళ్లీ పనిలోకి పోగలదు... కాని ఎలా? తనను ఎవ్వరూ పనిలోనికి తీసుకోవడం లేదు. 'పోరా నువ్వేం పని చేస్తావు' అన్న జవాబే! మరి తనకు వచ్చిన వృత్తి పాటలు పాడడమే! ఈ వృత్తితో యిల్లు గడిచేదెలా? తల్లికి మందు ఎక్కడ నుంచి వస్తుంది?' ఆవేదన, తను రోజంతా పడిన శ్రమ, ఆకలి, అన్నీ కలిసి అతని హృదయాన్ని కలచాయి. మనస్సులో తుపాను రేగింది.

రామికి దగ్గు తెర వచ్చింది. దాని తరవాత చాలా ఆయాసపడింది. ఒకటె రెండు రక్తపు చుక్కలు ఆమె పెదాల మీద కనిపించాయి. ఇది చూచి భయపడ్డాడు అప్పన్న. "ఇప్పుడే వస్తానమ్మా" అన్నాడు గాద్గదికంగా. "ఎ..క్క..డి..కి.. బాబూ...?" ఎంతో ప్రయత్నం మీద అడిగింది రామి. "డాక్టరు దగ్గరికి..." అన్నాడు. 'వద్దు' అన్నట్టు సౌజ్ఞ చేసింది.

కాని అప్పన్న చినిగి శల్యమైన గుడిసె తలుపులు మూసి గబగబా ఆ చీకట్లో వెళ్లిపోయాడు. తనకు అంతకు ముందు తెలిసిన డాక్టర్‌గారి ఇంటికి పోయి తలుపు తట్టాడు. డాక్టర్ ఇంట్లో లేరని జవాబు. చాలా సేపు మెట్లమీద కూర్చున్నాడు. కడుపులో ఆకలి మెలికలు తిరుగుతున్నది.

చాలా రాత్రికి డాక్టర్ యిల్లు చేరారు. "డాక్టర్ బాబూ మా అమ్మకి ఏమీ బాగా లేదు....." గొంతులో అభ్యర్థన "చూడు అప్పన్నా! మేము రోగుల్ని ప్రైవేటుగా యింక చూడకూడదు" అన్నారాయన లోపలికి పోతూ.

అప్పన్న కేమీ తెలియ లేదు. "అయ్యా..." అన్నాడు. "చెప్పానుగా నే చూడలేనని... అప్పుడైతే ఆసుపత్రి నుంచి వస్తూ పోనీ పాపం అని మానవత్వంతో చూచేవాడిని... నా దగ్గిర వున్న మందులు యిచ్చేవాడిని... మానవత్వంగా బ్రతికే వారిని కూడా 'అలా వుండవద్దు' అనే ఈ ప్రభుత్వానికి తలవంచి వుండాలి మేము... ఒక వేళ నే వచ్చినా ప్రాక్టీసు చేస్తున్నానని నన్ను పట్టి ఉద్యోగం నుంచి తొలగించవచ్చు! తనకు మాలిన ధర్మం నే చేయలేనురా..." అన్నారు.

ఏమీ అర్థంకాక వెనుతిరిగాడు అప్పన్న. ఎప్పుడూ నవ్వుతూ చక్కగా మాట్లాడే డాక్టర్ విసుగ్గా ఎందుకున్నారో కూడా అతని చిన్న బుర్రకు తట్టలేదు.

చాలా రాత్రి గడిచింది. గాలి ఆ పూరి కొంపలోనికి జొరపడి అందరి దీన చిత్రాన్ని గాంచి విలపిస్తూ బయటకు పోతున్నది. అప్పన్న మెల్లిగా లోపలికి వచ్చాడు. ఏడ్పుతో అతని కండ్లు వాచి ఎర్రగా వున్నాయి.

నిశ్శబ్దంగా తల్లి మంచం దగ్గరకు వచ్చి కూర్చున్నాడు. రామి నెమ్మదిగా కళ్లు తెరిచింది. అప్పన్నను చూచి అతని తల నిమిరింది విచారంగా. చిరునవ్వు ఆమె పెదిమెల మీద మెదిలింది. ఇంకా ఏమీ అర్థం కాక ఆలోచిస్తున్న అప్పన్న తలపులు తల్లి దగ్గుతో పటాపంచలయ్యాయి.

''ఏమ్మా మంచినీళ్లు కావాలా..'' అని అడిగాడు తల్లి మీదకు వంగి. అవసరం లేదన్నట్లు తల వూపింది. ఆమెలో మాట్లాడే ఓపిక లేదు. చాలా ఆయాసంగా వుంది. కళ్లు తెరచి అప్పన్నను చూసింది. ఆ గుడిసెలో ఓ మూల చింకి చాపమీద ఆకలితో పోరాడుతూ నిద్రాదేవి కౌగిటిలో యిమిడి పోయిన పాపను చూపి ఏదో చెప్పబోయింది... కాని నోట మాటరాలేదు. రెండు మూడు సార్లు పెదవులను తడిచేసుకుంది. నీరసంగా పెదిమెలు కదిలాయిగాని మాట లేమీ బయటకు రాలేదు. మాటలకు బదులు దగ్గుతెర వచ్చింది. దగ్గుతో పాటు రక్తం కూడా చిమ్మింది... ఒకటి రెండు సార్లు వ్యర్థ ప్రయత్నం చేసి అప్పన్నను చూస్తూ కళ్లు మూసింది రామి. భోరున ఏడుస్తూ తల్లి చల్లని గుండెలలో తలదాచుకున్నాడు అప్పన్న. ఆ కొంపలోని దీపం ఆముదం లేక ఆరిపోయింది. ఆ యింటిలోని పెద్దదిక్కు మందులు లేక పోయింది... అహా... ఈ శతాబ్దం అంతమయ్యేలోగా అందరికీ ఆరోగ్యం.... ఆనందం.... ఎంత హాస్యాస్పదం... ఆ గుడిసెలో చీకటి... అప్పన్న జీవితంలో అంధకారం....

కొన్ని రోజుల తరువాత అదే దీపం కింద నీరసంగా పాట సాగిస్తున్నాడు అప్పన్న. ఇప్పుడతని పక్క అతని చిన్న చెల్లెలు దుమ్ములో పొర్లాడుతూ వుంది. యథాలాపంగా ఆ వీథిలో ప్రజలు చక చకా నడుస్తూ అప్పన్న ఉనికే గుర్తించకుండా ముందుకు పోతున్నారు. బడుగు వర్గాల వారిని ఆదుకునే ధీరులు! వీరులు!! చాలా రాత్రి దాటింది. అంతకు ముందు చీకటి పడగానే యింటి ముఖం పట్టేవాడు తల్లి కౌగిటిలో జేరడానికి. కాని యిప్పుడా తొందరలేదు. వీథిలోని జనం సద్దు మణిగింది. తన పాట వినేవారెవ్వరూ లేకపోయినా మెల్లిగా పాట సాగిస్తున్నాడు అప్పన్న. గొంతు జీరపోయింది. గాలి పెద్దగా వీస్తూ రోడ్డు మీది దుమ్మును ఎగురవేస్తున్నది. ఆ గాలిలో సురిటీలు కొడుతున్నదా పాట... ... దూర దూరంగా మోసుకు పోతున్నదా దీన స్వరాన్ని ... ... ...

## గులాబీ

తేనెటీగలా నాకూ
'మందార మకరంద
మాధుర్యమున'
తేలి ఆడాలనే వుంది.
కాని నేను మట్టిలో
కూరుకుపోయిన 'వేరు'ను.
నీకూ నాకూ మధ్యను
గుచ్చుకుపోయే
గునపాల వంటి సూదులు
లెక్కకు మిక్కిలిగా వున్నాయి.

—''శ్రీవిరించి''

## నువ్వూ అంతే.

నవ్వూ
బెజవాడ నడిరోడ్డున పడుకున్న ఎద్దూ
ఒకటే.
కలం గడ్డి నెమరేస్తూ వుంటారు.
కళ్ళు మూసుకుని
సెక్సు తారల వాల్ పోస్టర్లు
నమిలేస్తూ వుంటారు
కదిలే జనం గొడవ
ఆకలి మంటలార్పే బండి గణగణలూ
వినపడవు మీకు!

—కన్నెగంటి చంద్రశేఖరరావు




PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

R.K. VIDEO DUB — PAL • NTSC • SECAM

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.

DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU SAM AND RAJ (718) 803-1013

WE DO VIDEO COVERAGE OF WEDDINGS
$35 — 1/2 Hour (min. 3 Hrs.)

**SPECIAL OFFER**

**GET $5 OFF**

Regular Price of $39.95 per tape up to 3 hours
WITH THIS COUPON

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

EXTRA COPY $15 ONLY





BANK OF BARODA

# We bring you 78 years of service. Dedication and Experience... ...We bring you our image —

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

Services:
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC

# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

## INDIA BAZAAR

42-65 Main St., Flushing, N.Y. 11355
**(718) 358-5252**
OPEN 7 days 10:00 AM to 7:30 PM

**NEW JERSEY**
170 South Main St., Metuchen, N.J. 08840
**(201) 549-8444**
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
**(201) 653-8116**
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

## GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
**(718) 458-7100**
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
**(718) 961-9311**
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

# GANESH GROCERIES

## OUR COMPLIMENTS

## TO

# B & A SECURITIES CORPORATION

**...For a job well done...**

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor

An American Express Company

AMERICAN EXPRESS

# R E T I R E M E N T   I N C O M E

*Dama Venkaiah

## COULD LIFE INSURANCE REPLACE IRAs AS TOP RETIREMENT WEALTHBUILDER?

The Tax Reform Act eliminated the IRA deduction for taxpayers (1) with adjusted gross incomes in excess of $50,000 ($35,000 if single) and (2) who are active participants in employer-sponsored retirement plans (including Keoughs).

-NONDEDUCTIBLE CONTIRBUTIONS- Of course, these taxpayers can continue to add to their IRAs with after-tax dollars. The contribution cap is the same as before: $2,000 ($2,250 for a taxpayer and nonworking spouse). While the contribution itself isn't tax-deductible, the earnings still grow and compound tax-free until they are withdrawn. Is it still worthwhile for these taxpayers to contribute to an IRA? As with all investment decisions it depends on many factors-age, investment preferences and overall financial picture. But since they can no longer deduct their IRA contributions, many high-income tax-payers are seeking alternatives.

-TOP IRA ALTERNATIVE- An investment in life insurance may be the perfect solution. Just like an IRA, investment earnings in a policy build up tax-free. But cash value life insurance has a number of built-in advantages that match-or even top-those offered by an IRA.

1. Access to cash: A life insurance policy's cash value is a ready source of tax-free funds that can be tapped at any time, for any reason. On the other hand, withdrawals from an IRA before the tapayer reaches age 59½ are generally subject to a 10% penalty plus regular income tax.

2. No required withdrawals: Not everyone wants or needs to retire by age 70½. But an IRA requires the tapayer to start taking annual withdrawals at that age, whether or not he needs them. An insurance policy's cash value can continue to accumulate as long as the policyholder wishes.

3. Investment flexibility: Many life policies offer investment options with rates of return that compare favorably to IRA investments.

4. Retirement income: As with an IRA, life insurance provides a number of options for retirement payouts, depending on the retiree's income needs. With a dividend-paying policy, the retiree can simply withdraw the dividends, leaving the cash value intact. Other retirees may want to systematically borrow against the cash value. Or the cash value can be paid out as a life annuity.

-BIG INSURANCE ADVANTAGE - Life insurance provides a major source of family security that an IRA can't offer-a tax-free death benefit.

Example: Mr. Murthy , age 42 earns $60,000 annually and participates in his company's retirement plan. He has been depositing $2,000 each year in an IRA. Starting in 1987, his contributions are no longer deductible. If Murthy continues to contribute $2,000 annually to the IRA for another 23 years (until he is 65), he will have accumulated about $131,530 (assuming an 8% reuturn).

-LIFE INSURANCE STRATEGY- Murthy takes the $2,000 that would have gone into the IRA and uses it to pay premiums on a dividend-paying whole life policy. One immediate advantage: He acquires an initial death benefite of $111,000. After 23 years,the policy's cash value is $130,500 and death benefit is $246,500.

The insurance policy gives Murthy much greater flexibility than the IRA. He can set up a plan in which he can skip premium payments in certain years, or make additional payments if he wishes. He's not subject to a $2,000 annual cap. Even better: In Murthy's arrangement, dividends go to purchase paid-up additions. His plan is structured so that he can stop paying premiums when he turns 65-but the cash value and death benefit keep going up.

*TAX, INSURANCE, PENSION CONSULTANT

**PROFESSIONAL ASTROLOGICAL SERVICE**

COMPUTERIZED COMPATIBILITY MATCHING

**A VERY CONFIDENTIAL LISTING**

## జ్యోతిష ఫలితములు

జాతకములను పంచాంగపద్ధతిలో వ్రాసియిచ్చుట, వివాహ, ఉపనయన, గృహప్రవేశములు మున్నగు శుభకార్యములకు ముహూర్తము పెట్టుట, రాశి ఫలితములు వ్రాసి యిచ్చుట మొదలగునవి.

పేరు, నక్షత్రము, జన్మ దినము మొదలగు వివరములు దిగువ చిరునామాకు పంపండి.

For Details: Send name, Date of Birth, Place of Birth, Birthstar etc. to

**ACMS/IIDI**
**P.O. BOX 598**
**BARDONIA, NY 10954**

## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

******************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
******************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

##########################################

**WATER -- THE WAY IT USED TO BE**

NSA BACTERIOSTATIC WATER TREATMENT UNITS

* Costs less than 3 cents per gallon!
* 3 year Home Warranty!
* Can buy on Easy Installments!
* Answer to cleaner and safer water!
* Removes Chlorine, Bad Taste, Odors!
* Inhibits bacterial growth within the unit!
* No filters change ever!
* Price range $49 (portable) to $539 ( Whole House)

For Further Information and Free Brochure

Contact: Ramesh, Cartwright & Associates
32 Hadler Drive, Somerset,
New Jersey 08873.
(201) 819-4668

Name: ______________________

Address: ______________________

______________________

Phone: ______________________

Profession: ______________________

##########################################

**R A O S. K A L L U R I**

Accountant

OFFERS PROFESSIONAL SERVICES

IN

* Accounting
* Book Keeping
* Payroll Taxes
* Income & Sales Tax

32 Valiant Road
East Brunswick
New Jersey 08816
(201) 390 - 9123

## శ్రీమతే రామానుజాయ నమః

## శ్రీ గోదాదేవి వైభవము

శ్రీ విల్లిబుత్తూరను గ్రామమున భట్టనాథుడను విప్రోత్తముడు ఉండెడివారు. వారు చాలా సౌమ్యులు. వారి గృహావరణములో పలురకముల పూల చెట్లను, పవిత్రమయిన తులసిని పెంచి ఆ గ్రామమున వెలసియున్న వటపత్రశాయికి అందమగు మాలలను కట్టి సమర్పించి ఆనందించెడివారు. వారికి బిడ్డలు లేరు. ఆ కొరతను తీర్చుమని వటపత్రశాయిని వేడుకొనెడివారు.

ఇలా కొంతకాలమునకు వారి కోరిక ఫలించెనా అన్నట్లు తులసి చెట్లకు బాదులు త్రవ్వుచుండగా అందమగు పసిపాప తులసి వనములలో దొరికెను. భూమి త్రవ్వుచుండగా దొరికినది గోద అని నామముంచి అల్లారు ముద్దుగా పెంచుకొనుచుండిరి. ఆ పాప శుక్లపక్ష చంద్రుని వలె దినదిన ప్రవర్ధమానమై తండ్రికి చేదోడుగా చిన్ని చేతులతో మొక్కలకు నీరు పోయుచూ, పూలు కోయుచూ, సన్నిధికి వెళ్ళి భగవానుని దర్శించుచూ ఉండెడిది. భగవదారాధన పరుడగు భట్టనాథునికి విష్ణుచిత్తుడని మరొక పేరు ఉన్నది. వారు భోజనానంతరము భగవానుని చరిత్రలను కాలక్షేపము చెప్పుచుండెడివారు. ఇరుగు పొరుగు వారందరూ వచ్చి శ్రద్ధాభక్తులతో వినెడివారు. వారందరితో పాటు చిన్నారి గోదా కూడ వింటూ ఉండి తన్మయము చెందుచుండెడిది. ఇలాగ కాల ప్రవాహములో గోదకు పెళ్ళీడు వచ్చినది, అపురూప లావణ్యవతియగు తనకుమార్తెను చూచి తల్లిదండ్రులే కాక ఇరుగు పొరుగు వారందరూ కూడ చాలా ఆనందించి, ఈ సౌందర్యరాశియగు ఈ కన్యను వివాహమాడు వాడు ధన్యుడని అనుకొనెడివారు. వరాన్వేషణము కొరకు ప్రయత్నము చేయాలని తండ్రి [illegible]యుగగా భగవానుని తప్ప ఇతర మానవులను వివాహమాడనని దృఢముగా చెప్పినది. ఆ మాటవిని విష్ణుచిత్తులు చాలా విచారించిరి. అర్చారూపుడగు పరాత్పరునికి మానవకాంత అయిన గోదకు వివాహము ఎట్లు సమకూరును అని చింతాక్రాంతులై ఆ దయామయుని వేడుకొనుచూ తులసీమాలల కైంకర్యము చేయుచుండెను. గోదా తండ్రి కట్టియుంచిన మాలలను ఎవరూ చూడకుండా సిగకు చుట్టుకొని మెడలో ధరించి తను దేవాదిదేవునికి తగుదునా అనుకొని నూతిలో తన ప్రతిబింబమును చూచుకొని మరలా ఆ మాలలను తీసి తండ్రిగారి బుట్టలో పెట్టుచుండెడిది. ఏమీ ఎరుగని ఆయన మాలలను సర్వేశ్వరుడైన వటపత్రశాయికి సమర్పించెడివారు. ఇలా జరుగుతూ ఉండగా ఒకరోజు హారము సమర్పించుటకు తీయగా తలవెంట్రుక కనబడినది. అయ్యో ఎంత అపచారము జరిగినదని బాధపడుచూ మాలలు సమర్పించక ఇంటికి తీసుకొని వచ్చి దండించక, కుమార్తెను ఇలా ఎందుకు చేశావమ్మా అని అడిగి అమ్మాయి చెప్పిన సమాధానముతో కలత చెందినవారై నిదురించిరి. ఆ రాత్రి స్వప్నములో శ్రీరంగనాథుడు భక్తాగ్రేసరా! నీవెందులకు విచారింతువు. ఆమె ధరించిన మాలలే నాకు అత్యంత ప్రీతిదాయకము. ఆమెను నేను తప్పక వివాహమాడెదను. అని సెలవియ్యగా మేల్కొని మహానందభరితులై ఈ శుభవార్తను బంధువులకు, కుమార్తెకు చెప్పి ఆ ఊరివారందరకు చెప్పి సంతోషించెను. ఆ దేశమునేలు వల్లభదేవరాయలకు చెప్పెను. ఆయన సంతోషించి సపరివార సమేతముగా వివాహమునకు వచ్చెదనని చెప్పెను. శుభముహూర్తమునకు శ్రీరంగనాథుడు మేళతాళములతో పల్లకి పంపించెను. పల్లకిలో గోదను అలంకరించి ఊరేగింపుగా పురివారందరూ, రాజ పరివారమంతా కలిసి శ్రీరంగమునకు వెళ్ళిరి. శ్రీరంగనాథుడు మానవరూపములో పెళ్ళికుమారుడై కల్యాణ మంటపమున వేంచేసియుండెను. సర్వాభరణ భూషితయగు గోదాదేవిని శ్రీరంగనాథుని ప్రక్కన కూర్చోపెట్టిరి. శ్రీరంగనాథుడు ముసిముసి నవ్వులతో గోదాదేవి పాణిని గ్రహించెను. పురుషోత్తముని పరిణయ మహోత్సవమును కనులార సేవించుటకు ముక్కోటి దేవతలు, సకల ప్రజానీకము వచ్చి ఆనందించిరి. విష్ణుచిత్తుని ఆనందమునకు అవధి లేదు. కళ్యాణము కాగానే గోదాదేవి శ్రీరంగనాథుని పాదారవిందములలో లీనమయ్యెను. భట్టనాథుడు చాలా విచారపడగా శ్రీరంగనాథుడు అర్చకముఖముగా, భట్టనాథా! నీవు క్షీరసాగరుని వలె కూతురిని ఇచ్చి నాకు మామగారయ్యావు. ఏల చింతించెదవు. నీవు ఇష్టము కోరితే అప్పుడు ఇరువురము నీకు దర్శనమిత్తుమని చెప్పగా భట్టనాథుడు దుఃఖమును విడిచి స్వగ్రామమగు శ్రీవిల్లిబుత్తూరికి వెళ్ళి వటపత్రశాయికి మాలా కైంకర్యము చేయుచూ అంత్యమున విష్ణుసాయుజ్యమును పరమపదమును పొందెను. శ్రీ గోద రచించిన సకల వేదసారమగు తిరుప్పావై నిత్యమును శ్రీవైష్ణవులు తిరువారాధనానంతరము పఠింతురు. నాచ్చియార్ తిరుమొళి, వారణమాయిరమని రెండు గ్రంథములు రచించెను.

— బంగారు సరోజిని, EAST HILLS, NY


IATA

**With Best Compliments From**

"For a fare deal ........" dial

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"........

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

For more information please call:-
Mr.VIVIAN
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

**MATRIMONIALS :: Correspondence invited :**

M01. For a well qualified Brahmin gentleman,27 yrs 5'8"tall, working in India; From educated US PR/CT Brahmin girls. Call Dr.Swarna at (714)625-5810.

M02. For a well qualified Brahmin gentleman,27 yrs 5'6"tall,MS(CS) employed in USA; From well educated Brahmin girls. Call Mr. Sastry at (214)517-7077.

M03. For a well educated Brahmin gentleman,28 yrs, 5'10"tall, Employed; from educated US Immgr/citizen Brahmin girls. Write to address given below (MMNAY)

M04. For a well educated Brahmin gentleman,25 yrs 5'9"tall, Working in US; From US resident/citizen Brahmin girls. Call Mr.Murthy at (718)358-2033.

M05. For a highly educated Brahmin gentleman,25 yrs 5'8"tall, residing in US; From US resident/citizen Brahmin girls.Call Mr.K.S.Murthy at (801)328-1511.

M06. For a Andhra Vysya gentleman, 26 yrs, 5'11" tall, working in India; From attractive US im/ctzn girls. Please call Mr. Chetty at (301)667-1316.

M07. For Well educated Brahmin gentleman, 33 yrs, 5'4"tall, residing in US; from educated Brahmin girls, GC/CT of US. Call Dr.Vuppala (201)536-2161.

M08. Brother looking for alliances from immgr/ctzn girls for 25 yr handsome physician doing residency in warangal. Please call (201)769-8579

M09. For 25 yr madhwa Brahmin boy from respectable family, Bharadwaja gothram, 5'4", BS(EE), MBA, well employed US ctzn; from well qualified girls in US. Write to IIDI, PO Box 598 Bardonia, N.Y. 10954.

M10. For a Viswa-brahmin gentleman,34 yrs,5'9"tall PhD, working in India; From US resident/citizen Telugu girls. Call Mr.Eshwar at (516)358-7842.

M11. For a Brahmin gentleman,29 yrs, 5'5"tall,MBBS, working in India; From educated Brahmin US im/ctzn girls. Please call Mr. Raju at (713)493-9054.

M12. For highly educated Brahmin gentleman,32 yrs, 5'8"tall, residing in US; from educated Brahmin girls, in US. Call 814-237-5231.

M13. For Well educated Brahmin gentleman, 30 yrs, 5'8"tall, MS(Eng) employed in US; from educated Brahmin girls. Call Dr.Kamalakar (201)548-5587.

M14. For a educated Brahmin gentleman, 27 years, 5'5"tall, well employed in US, US/PR; From educated Brahmin girls . Mr.RaviShanker at (914)634-9616.

M15. For a highly educated Brahmin gentleman,28 yrs 5'6"tall, PhD candidate; From educated Brahmin US PR/CT girls. Call Mr. Chalam (803)654-8499.

M16. For well educated Brahmin gentleman, 35 yrs, 5'7"tall, residing in US; from educated Brahmin girls,PR/CT of US. Call Mr.Vemparala 518-438-4296.

M17. For highly educated Brahmin gentleman, 30 yrs, 5'5"tall, PR of US, well employed; From educated Brahmin girls. Wr.to adr given below. (MRCJA).

M18. For well educated Naidu gentleman, 28 yrs, 5'7"tall, working in US; from educated naidu girls, PR/CT of US. Call Mr.Swamy at 718-358-2033.

F01. For a Brahmin girl, 27 years,5'1" tall;BS(EE) Employed,US citizen; From well qualified Brahmin gentlemen in US.Wr.to address given below.(FKIAL)

F02. For a Telugu(vyd) Brahmin girl, Double MA in Journalism & Linguistics.30 years,5'3" tall, only child. From Telugu Brahmin professional men under 35 yrs old. Contact girl's uncle at (201)767-6225.

F03. For highly educated Brahmin girl,36 yrs,5'tall MS, PhD cand. residing in US; from educated Brahmin gentlemen, PR/CT of US. Call 814-237-5231.

F04. For a well educated Brahmin girl, 26 years, 5' tall; BS,In India; From well qualified Brahmin gentlemen in US.Call Mr.Chandrasekhar (516)624-8393

F05. For a viswa-brahmin girl,28 yrs,5'1"tall;MBBS, working in India; from Telugu gentlemen, US PR/CT. Please call Mr. Eshwar at (516)358-7842

F06. For a highly educated Brahmin girl,30 years, 5'1" tall; US immgrnt; From well qualified Brahmin gentlemen in US.Write to the address below.(FLNBY)

F07. For a educated Brahmin girl,24 years,5'5"tall Graduate Student in India. From US immigrnt/citizen Brahmin gentlemen. Pl Call Mr.Kasturi (516)935-0227

F08. Brother looking for professional,handsome boys for good looking well educated 24 and 21 year US/PR Reddy girls, sys.analyst jobs. Call (203)658-2373.

F09. For a Telugu vydeeki Brahmin girl, harithasa gotram,23 yrs,MBBS,presently in US;w/ trad. values, very attractive. From Telugu Brahmin professional men < 30 yrs. Contact girl's uncle (201)767-6225.

F10. For a highly educated Brahmin girl, 32 years, 5' tall, US Perm.Res; From well qualified Brahmin gentlemen in US. Call Ms.Brinda at (516)358-7842.

F11. For a well educated Brahmin girl, 26 years, 5' tall; MS,In India; From well qualified Brahmin gentlemen in US.Call Mr.Chandrasekhar (516)624-8393

F12. For a educated Brahmin girl,24 years,5'1"tall working in NY; From US immigrnt/citizen Brahmin gentlemen. Write to address given below. (FBNAY)

F13. For a well educated Brahmin girl, 25 years, 5'3" tall; MS(CS); From well qualified Brahmin gentlemen US PR/CT. Call Mrs.Usha (919)848-9641

F14. For a Telugu niyogi girl of 25 yrs, 5'6"tall finished MBBS in 1986, presently working in Hyd'bad From Brahmin professionals. Wr to adr below.(FRGNJ)

F15. For a MBBS Brahmin girl, 24 yrs, 5'1", doing residency in New Delhi from respectable family;From Medico Brahmin boys. Please call (313)981-0107.

F16. For a Telugu Brahmin girl, MS(Life Sc), M.Phil (Microbio) 24 yrs,5'6" tall, residing in India;From well settled Brahmin gentlemen above 5'10".; AND
F17. For a Telugu Brahmin girl, MS(genetics),24 yrs 5'2", residing in India;From well settled/qualified Brahmin gentlemen.; Write to Mr.Ramana K. Rao, Plot No 16, Laxminagar, Sec'bad-500003, AP, India.

F18. Slim attractive educated issueless vegetarian widow, 36 yrs, invites corresp. with photogr. from S.Indian professionals. Wr to adr below.(FJNOH)

F19. Parents seek alliance for graduate working immigrant kamma girl, 24 yrs, 5'3" tall, fair ;From educated men in USA. Write to address below.(FDNVY)

F20. For a educated Brahmin girl, 27 yrs,5'3"tall, Employed, US ctzn; From well qualified Brahmin gentlemen in US. Wr to address below. (FHLBA)

F21. For a well educated Brahmin girl, 22 yrs, 5'6" residing in US; From well qualified Brahmin men in US. Please call Mr. Murthy at (412)341-2087.

---

Matrimonial correspondence/enquiries & information may be sent to : TFAS - MS, P.O.Box 775
Basking Ridge, NJ 07920.

---

PLEASE NOTE THAT NEITHER TFAS, TELUGU JYOTHI NOR ANY OF IT'S MEMBERS ARE RESPONSIBLE FOR ANY CONSEQUENCES RESULTING OUT OF THIS COLUMN.

---

"ఏమోయ్! మీ ఆవిడ చాలా పెద్ద కుటుంబంలోంచి వచ్చిందటగా?" అడిగాడు కుటుంబరావు.

"ఆ! ఆ! ఆ పెద్ద కుటుంబంతో సహా వచ్చింది. అదే నా బాధ" అన్నాడు కుచేలరావు.

---





**B O J E D L A & C O M P A N Y**

PUBLIC ACCOUNTANT

Corporate Taxes — Partnership Taxes

Individual Taxes — Investment Analysis

AND

Tax Planning

CALL FOR AN APPOINTMENT

(914) 963-5280 (Between 9 AM - 3 PM)

(914) 968-9482 (Between 7 PM - 12 AM)

"SERVICE OFFERED AT OUR BEST"



# Viswam & Associates

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-499-9825
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services "A-Team"* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with a large number of **Fine Insurance Carriers and Investment Brokers** such as *Robert W. Baird Co. Inc.*, (*Member of New York Stock Exchange*).

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Short Pay Life Plan
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan

**RETIREMENT PLANS**

*Keogh Plans
*IRA
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
*Funding Options - Securities and CDs*

**INVESTMENT PRODUCTS**

*Stocks, Bonds, Mutual Funds
*Tax Sheltered Limited Partnerships

**ANNUITIES**

*Fixed & Variable

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

INVESTMENT MANAGEMENT

STOCKS, BONDS & OPTIONS

**DISCOUNT BROKER**



*Gives*

**FULL-SERVICE**

1. Investment Information
2. Savings on Commissions
3. Retirement Accounts: IRAs & KEOGHs

**Vaikunta Murty Gulivindala**

**WILLIAM M. CADDEN & CO.**
100 WALL STREET, 21st Floor, New York, New York 10005
**800-221-2889 MURTY 212-747-5018**
MEMBER, NASD / SIPC

---

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

---

LAKSHMI PALACE
**********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

---

CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372

* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED



# నైట్ డ్యూటీ

రెండు గంటల రాత్రివేళ హాస్పటల్ ఎలా ఉంది? అమ్మడొక్కలోముడుచుకొని పడుకొన్న పిల్లవాడిలా ఉంది. చీకటి కుండపోతగా కురుస్తున్న వానలా ఉంటే, మంచు చెమ్మగిలిన కంటిలోంచి జారుతున్న కన్నీటి బొట్టులా ఉంది. "**A.T.S** వైల్ ఒకటి తెచ్చి పెట్టవా" అన్న మాటలకు ఉలిక్కిపడి అటు చూశాను. వాణి. నా క్లాస్‌మేట్. ఇదేమిటి ఇక్కడ ప్రత్యక్షమయింది. "ఏమిటి మీ నర్సింగ్ హోమ్‌లో **A.T.S** కూడా లేదా?" అన్నాను నవ్వుతూ. "కాదు. పర్సనల్ యూజ్‌కి." సన్నగా పీలగా పొరల్ని చీల్చుకు వస్తున్నట్టుగా వినిపించింది తన గొంతు. తలపైకెత్తి చూస్తే మసక వెలుతురులో తనకళ్ళచాటున మెరుస్తున్న నీటిపొర.

"రావు ఈరోజు మళ్ళీ కొట్టాడు. అలా చూడకు. ఎంత డాక్టర్ని అయినా అతనికి పెళ్ళాన్నే కదా! ఫేటల్‌గా ఉన్నాయి దెబ్బలు. ప్రివెంటివ్‌గా **A.T.S** తీసుకుందామని. అమ్మా వాళ్ళ యింటికి వెళ్తున్నాను. నర్సింగ్ హోమ్ తనదట. నేను రాకూడదట. వచ్చినా

**తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) 1988 ఉగాది కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ.**

ఏదీ ముట్టుకోగూడదట." ఎందుకుకొట్టాడు అనే ప్రశ్నలాంటి నా చూపులకు "పెద్ద కారణమేమీ లేదు. కొత్తగా ఒక నర్సింగ్ గర్ల్‌ను ఎప్పాయింట్ చేశాడు. అది చాలా మిస్చీవస్ లేడీ. ఇద్దరూ రాసుకు పూసుకు తిరుగుతుంటే నాకు కడుపులో కెలికినట్లు ఉండేది. వాళ్ళకింత చనువు యివ్వవద్దు నెత్తికెక్కుతారు అని ఎడ్వైజ్ చేశాను. నన్ను అనుమానిస్తావా? అయినా నా యిష్టం వచ్చిన దాన్తో... అంటూ..." వాణి ఏడుస్తుంది. ఎలా ఓదార్చాలి. ఏమని ఓదార్చాలి. ఇంజక్షన్ ఇస్తూ "ఆపాటి మొగుడనే వాడు లేకపోతే బ్రతకలేవా? అన్నాను. "బ్రతకలేక కాదుకానీ పాప మాటేమిటి?" జవాబు దొరకని ప్రశ్నలా చరచరా చీకట్లోకి వెళ్ళిపోయింది వాణి.

వాణి తాలూకు విషాదాన్ని నెమరు వేసుకుంటూ పక్కనున్న టీస్టాల్ వైపువెళ్ళాను. టీ తాగి, చలిలో బిగుసుకుపోయిన చేతుల్ని పాంటు జేబులో దాచుకొని, వెచ్చగా ఉండటానికి లోగొంతుకలో శ్రీశ్రీ పాటలు పాడుకుంటూ హాస్పటల్‌లోఅడుగుపెట్టేంతలో అక్కడ వరండా హంసల దీవిలా ఉంది. గుంపులు గుంపులుగా నర్సులు అక్కడ మూగి ఉన్నారు. క్యాజువాలిటీ వార్డు ముందు నిలబడి వార్డుబాయ్‌లు డ్యూటీడాక్టర్లు వింతను చూస్తూ నిలబడ్డారు. "నర్సుల లైటనింగ్ స్ట్రైక్" అన్నాడు డాక్టర్ రఘు. "పిడియాట్రిక్స్ వార్డులో కుర్ర హౌస్ సర్జన్ ఒకడు నర్సును చితకబాదాడట. అతణ్ణి సస్పెండ్ చెయ్యమని ఈ స్ట్రైక్" అసలేం జరిగింది అన్నాను. "ఆ హౌస్‌సర్జన్ పన్నెండింటికి నిద్ర వస్తుంది. ఎంటిరైటిస్ కేసు వాడికి సెలైన్ పెట్టమని నర్సింగ్ స్టూడెంట్‌తో చెప్పి వెళ్ళాడట. మూడింటికి వచ్చి చూస్తే సెలైన్ లేదూ పాడూలేదు. పేషంటు డిహైడ్రేటింగ్ కండీషన్‌లో ఉన్నాట్ట. ఈ హౌస్‌సర్జన్ ఆ పిల్లనర్సుని పిలిచి సెలైన్ ఎందుకు పెట్టలేదు అని అడిగాడట. బిజీగా ఉన్నాను.టైమ్‌లేదు అందట ఆ పిల్ల. వీడు ఎవడితో అంటే వాడితో పడుకోడానికి టైమ్ ఉంటది, వార్డుపనికి మాత్రం ఉండదు. అన్నాడట. "మర్యాదగా మాట్లాడరా! యిడియట్" అంటూ ఆ పిల్ల రిటార్డు ఇచ్చింది. దాంతో మనవాడు రెచ్చిపోయి ఆ పిల్లను ఎడాపెడా కొట్టాడట." ఆర్.ఎమ్.వో వచ్చి నట్లున్నాడు. నర్సులు స్లోగన్స్ యిస్తున్నారు. 'సతీ'నామ సంవత్సరం కదా! ఇంకా ఎన్ని ఘోరాలు చూడాలో యిలాంటివి.

కబళము దొరకని బిచ్చగాడిలా నిద్రకోసం తపిస్తున్నాయి నా కళ్ళు. డ్యూటీరూమ్‌కి చేరి ఒక కుర్చీలో కూలబడిపోయాను. మెలుకువ వచ్చేసరికి రాత్రి వెళ్ళిపోవటానికి సిద్ధమై ఉంది. రిథమిక్‌గా సాగిపోయే బృంద గానంలా వినిపిస్తుంది. బయట పక్షుల కలకలం. కిటికీకి బయట వ్రేలాడుతున్న మంచుపూలు వెండి రంగు పులుముకుంటున్నాయి. క్యాజువాలిటీలో అరుపులు కేకలు వినిపిస్తున్నాయి. అక్కడికి వెళ్ళేసరిగా సి.ఎమ్.ఓ పెద్దగా కోపంగా అరుస్తున్నాడు. ఒక ఇరవై యేళ్ళ అమ్మాయి నిర్భయంగా పొగరుగాఅతనివైపు చూస్తుంది. "ఏమిటి నీకు సంజాయిషీ ఇచ్చేది. డ్యూటీ ఆర్థోపెడీషియన్ లేదు. ఇకరాడు. తొమ్మిదింటికి ఓ.పికి తీసుకెళ్ళండి. ఇప్పుడు మేం చెయ్యడానికేం లేదు. మీరిక వెళ్ళండి" అంటున్నాడు మా సి.ఎమ్.ఓ 'ఏంటయ్యా వెళ్ళేది. వైద్యంకోసం ప్రాణాలరచేతుల్లో పెట్టుకొని మైళ్ళదూరంనుంచి వస్తే వాడులేడు, వీడులేడు అని కసుర్తారు. ఇది గవర్నమెంటు ఆసుపత్రా? మీ సొంత దివాణమా?" ఆ పిల్ల దబాయిస్తుంది. "నోరు మూసుకువెళ్ళవే! డర్టీబిచ్! జోసఫ్ వీళ్ళను బయటకు లాగేయి" సి.ఎమ్.ఓ మాటలు పూర్తికాకముందే అతని చెంప చెళ్ళుమంది. "యూ ఆర్ టాకింగ్ లైక్ ఎ పిగ్! నీలాంటి వెధవలందర్ని ప్రజలు నడిరోడ్డుపై చెప్పు తీసుకుకొట్టే రోజు వస్తుంది". ఆ అమ్మాయి ఉగ్రంగా, భయంకరంగా, గర్జించి ముసలి తల్లిని నడిపించుకొని బయటకు వెళ్ళిపోయింది. ఆ అమ్మాయితోపాటే మిగిలిన కొద్దిపాటు చీకటీ వెళ్ళిపోయింది. ఉదయం వచ్చేసింది.

నా నైట్ డ్యూటీ ముగిసింది. కానీ ఇంకా ఎన్నెన్ని రాత్రులు శవంలా నిర్జీవంగా భయం కలిగించేవి రానున్నవో?

డాక్టర్ వి.చంద్రశేఖర్




RENEW YOUR MEMBERSHIP.

## మృత్యువు

శూన్యం నించి ఏదో ఉద్భవిస్తుందనుకుంటే
అది వట్టి భ్రమ
చీకటి పెంజీకటి అవుతుంది
చిరు వెలుగు రేఖ వెల్లువై
వెలుగులు విరజిమ్మదు
కాలానికి కాళ్ళు విరక్కొట్టి
ఆలింగనం చేసుకుంటున్న మృత్యువును
విసురుగా వెనక్కు తోసేద్దామనుకోవడం
అనాదిగా మనిషికి పుర్రెలో తొలుస్తున్న కోరిక
ఆవహించిన శూన్యం అనంతం
కాలం ఒక ఆక్టోపస్
మృత్యువు అనివార్యం
చిరశాంతి నిలయం
తుది విశ్రాంతి సౌధం

—వాణీరంగారావు



# పురాణ కథలు

ప్రయాగ రామకృష్ణ

ఒకసారి వ్యాస మహర్షి శౌనకాది మునీంద్రులున్న నైమిశారణ్యానికి వెళ్లాడు. అక్కడి రుషులందరు శివ భక్తులు. విశ్వేశ్వరుడొక్కడే దేవుడని వాళ్ల గట్టి నమ్మకం. పరాశర కుమారుడు అందుకు ఒప్పుకోలేదు. ''హరి ఒక్కడే దేవుడు. అతనే సేవింపతగినవాడు. అందరికీ ఆరాధ్యుడు. వేదం కన్నా ఉత్తమ శాస్త్రం, అచ్యుతుని కన్నా అన్యదైవం లేరు. హృషీకేశుడు పరాత్పరుడు. సకలార్థము లిచ్చువాడు విష్ణువొక్కడే. ఇది ముమ్మాటికీ నిజం'' అన్నాడు. ఈ ప్రతిపాదనకు నైమిశారణ్యవాసులు చాలా బాధపడ్డారు. ''వ్యాస మహర్షీ! నీవు మాకు పూజనీయుడవు. శ్రుతి, స్మృతి, పురాణాల రహస్యం తెలిసినవాడవు. వేదాలను విభజించిన మహానుభావుడవు. కాని, విష్ణువొక్కడే దేవుడని నువ్వంటే మాత్రం మేము ఒప్పుకోము. కావాలంటే కాశీకి వెళ్లి విశ్వేశ్వరుడ్ని దర్శించు. విశ్వేశ్వరుడు స్వయం ప్రకాశుడని నీకే తెలుస్తుంది'' అన్నారు ముక్తకంఠులై.

వ్యాసుడికి కోపం వచ్చింది. శిష్యులతో వెంటనే కాశీకి వెళ్లాడు. హరి నామ స్మరణ చేస్తూ అందరూ విశ్వేశ్వరుని ఆవాసాన్ని చేరుకున్నారు. వ్యాస మహర్షి శిష్యుల మధ్య నిలబడి కుడిచెయ్యి ఎత్తి గొంతు పెంచి ''సర్వేశ్వరుడు హరి ఒక్కడే సేవ్యుడు'' అన్నాడు. శిష్యులు వంతపాడారు.

భవన ముఖద్వారంలో వున్న నంది కోపగించుకుని వెంటనే వ్యాసుడు ఎత్తిన ఆ చేతిని అలాగే స్తంభింపచేసింది. నోట మాట పెగలకుండా చేసింది. శంకరుని నిలయం ముందు నిలబడి విష్ణువొక్కడే దేవుడనటం వలన వ్యాసుడికి ఆ దుస్థితి కలిగింది. వ్యాసుడు చెయ్యి దింపలేకపోయాడు. నోరు మెదపలేకపోయాడు.

ఇదంతా గమనిస్తున్న మహా వినోది విష్ణువు ''తాపసీ! నిజంగానే నువ్వు అపరాధం చేశావు. నీవల్ల నాకు కూడా భయం పట్టుకుంది. ఈశ్వరుడొక్కడే దేవుడు. ఆ మహానుభావుని దయవల్లే నేను చక్రిని, లక్ష్మీపతిని అయ్యాను. శంభుని వల్లనే నాకు త్రైలోక్య రక్షా సామర్థ్యం కలిగింది. అతని వరం వల్లనే నాకు అనంతైశ్వర్యం వచ్చింది. నామీద నీకు నిజంగా భక్తి వుంటే శంకరుని ప్రార్థించి ప్రసన్నుడ్ని చేసుకో'' అన్నాడు.

వ్యాసుడు సరేనని తల వూపాడు కాని, నోట మాట రావడంలేదు. విష్ణువు అది గమనించి వ్యాసుని కంఠాన్ని తన చేతితో స్పృశించాడు. ఎత్తిన చెయ్యి దింపలేకపోయినా వ్యాసుడికి మాట్లాడే శక్తి వచ్చింది.

''రుద్రుడొక్కడే దేవుడు. ద్వంద్వాతీతుడు మహేశ్వరుడు. కాలకూటం మింగి హ[illegible] బ్రహ్మాది దివ్యులను రక్షించిన పరా దైవం శంకరుడే'' అని మహేశ్వరుడ్ని ప్రార్థించేసరికి ఎత్తిన చేతిని దించుకోగలిగాడు వ్యాసుడు. అక్కడే లింగాన్ని ప్రతిష్ఠించి అర్చించాడు. అది వ్యాసేశ్వరమని తరువాత ప్రసిద్ధి పొందింది. వ్యాసుడు శివ భక్తుడై కాశీ పట్టణంలోనే వుంటూ వచ్చాడు.

ఒకనాడు వ్యాసునికి, అతని శిష్యులకి కాశీపురిలో భిక్ష లభించలేదు. శిష్యుల్ని పిలిచి భిక్ష దొరక్కపోవడానికి కారణ మేమిటని వ్యాసుడు అడిగాడు. ఎవరూ ఏమీ చెప్పలేకపోయారు. రెండవ రోజు కూడా అలాగే జరిగింది. ఎక్కే గుమ్మం, దిగే గుమ్మం కాగా ఆరోజు కూడా పట్టెడన్నం పుట్టలేదు గురుశిష్యులకి.

'కాశీలో భిక్ష దొరక్కపోవడ మేమిటి? విశ్వేశ్వరుడు, గంగ, అన్నపూర్ణ కొలువై వున్న ఈ నేలమీద అన్నక్షయ మేమిటి? విశాలాక్షి కాశీవాసులకు ఏ కష్టమూ రాకుండా సర్వ వేళలా ఆదుకుంటుందని ప్రతీతి. మరి మనకీ పస్తు ఏమిటి? కాశీ నగరం నిర్మల కైవల్యపద మంటారు. ఈ నగరవాసులకు పునర్జన్మ వుండదంటారు. ఇక్కడ ఆకలి బాధలుండవంటారు. కాని మనకు ఒక్క కబళం కూడా దొరక్కపోవడ మేమిటి?' అని మధనపడిన మునీంద్రుడు ఆకలికి అల్లాడుతున్న శిష్యుల్ని చూడలేక, అలిగి, ''మూడు పురుషాంతరాలు ఈ నగరంలో విద్య,

## తామసఫలం

ధనం, ముక్తి లేకుండా వుండుగాక'' అని శపించాడు.

ఇంతలో విశాలాక్షి మందిరం ముందు ఒక గృహిణి కన్పించి ''స్వామీ! ఇవేళ మాకు అతిథి ఎవరూ దొరకలేదు. అతిథికి పెట్టకుండా నా భర్త భుజించడు. నీవు మాకు అతిథిగా రా'' అని పిలిచింది. వ్యాసుడు ఆశ్చర్యపడి ''తల్లీ! నువ్వెవరు? ఇంతకుమునుపు నిన్ను కాశీ పట్టణంలో చూచిన గుర్తులేదు. అమృత స్వరూపిణిలా గోచరిస్తున్నావు. ధర్మమూర్తిలా కనిపిస్తున్నావు. నీ ఆదేశాన్ని తప్పక నిర్వర్తిస్తాను. కాని నాకో నియమం వుంది. శిష్యులు లేకుండా నేనొక్కడ్నీ భిక్ష తీసుకోను. పది వేలమంది శిష్యులున్నారు. సూర్యాస్తమయం కాకుండా మా అందరికీ భోజనం పెడతానంటే సంతోషంగా వస్తాం'' అన్నాడు. ఏమాత్రం సంశయించకుండా సరేనంది ఆ ఇల్లాలు. క్షణంలో వ్యాసుడు శిష్యులతోసహా తిరిగివచ్చి, ''తల్లీ! అందరం వచ్చాం. భోజనం పెట్టు'' అన్నాడు. ఆమె లోపలికి వాళ్లందర్నీ ఆహ్వానించి కడుపు నిండా అన్నం పెట్టింది. తరువాత నూతన వస్త్రాలు బహూకరించింది. సంధ్యా సమయం కావస్తుండగా వ్యాసుడు ఆ గృహిణిని ఆశీర్వాదాలతో అభినందించి శలవు తీసుకోపోయాడు. మునికి నమస్కరిస్తూ ఆమె ''స్వామీ! అన్నీ తెలిసిన విజ్ఞులు మీరు. తీర్థవాసుల ధర్మమేమిటో సెలవివ్వండి'' అని అడిగింది.

''ఉద్వేగం పరిహరించిన వాక్కు కలిగివుండడం, పరుల ఉత్కర్ష సహించడం, తన బుద్ధి మేరకు నిశ్చయించి సక్రమంగా పనులు చేయడం సర్వులూ మెచ్చే ధర్మాలు'' అని వ్యాసుడు చెప్పాడు. ''మహర్షీ! ఈ ధర్మాలలో ఏవి మీలో వున్నాయో చెబుతారా?'' అని మళ్లీ అడిగింది గృహిణి.

వ్యాసుడు నిశ్చేష్టుడయ్యాడు.

ఇంతలో గృహస్థు బయటకు వచ్చి ''కాశీపురిని శపింప పూనుకున్నావు. దానివల్ల నీవు చెప్పిన ధర్మాలను నీవే అతిక్రమించినట్లయింది కదా! మునులకు స్వార్థం వుండకూడదు. తాపసులకు తామసం నిషిద్ధం. పరమ పవిత్రమైన ఈ క్షేత్రంలో నీ వంటి మునులు వుండకూడదు. నీవు తక్షణం ఈ క్షేత్రాన్ని విడిచి వెళ్లు. ఇక్కడ ఎవరిపట్లనైనా సరే దౌష్ట్యం పనికిరాదు. దుష్టత్వంవల్ల అనేక అనర్థాలు కలుగుతాయి'' అన్నాడు.

ఆ మాటలు వింటూనే ముని తల దించుకున్నాడు. ఆ జంట శివపార్వతులని అప్పుడు వ్యాసులవారికి అర్థమైంది. అన్నపూర్ణ పాదాల మీద వాలి మన్నించమని ప్రార్థించాడు.

కనీసం ప్రతి అష్టమినాడైనా తనకు కాశీపుర ప్రవేశం కల్పించవలసిందిగా మహర్షి వేడుకున్నాడు. విశాలాక్షీ విశ్వనాథులు ప్రసన్నులై అనుమతిని ఇచ్చి అంతర్థానులయ్యారు.

అపరాధఫలంగా వ్యాసుడు కాశీ క్షేత్రం విడిచి వెళ్ళిపోయాడు. గంగ ఆవలి తీరాన నివాసం ఏర్పరచుకున్నాడు.

ఈ కథ శ్రీ స్కాంద మహా పురాణం కాశీ ఖండంలో వుంది.

## మహాత్ముని మహితోక్తులు

నాజీవితమే నా సందేశం.

మానవుని అంతిమ లక్ష్యం ఈశ్వర సాక్షాత్కారమే.

మనం భగవంతునికి భయపడితే - మనమంటే మనుష్యులకు భయం తొలిగిపోతుంది.

నీవేమి చేసినా సక్రమంగా చెయ్యి. సుందరంగా చెయ్యి.

మన కర్తవ్యం చివరి క్షణం వరకు సేవ చేయటమే.

ప్రారబ్ధం తప్పకుండా వున్నది. కాని దానితో పాటు పురుషార్థం కూడా వున్నది.

ఆదర్శం లేని మానవుడు చుక్కానిలేని ఓడ లాంటివాడు.

సత్యం వజ్రం వలె కఠోరమైనది. కమలం వలె కోమలమైనది.

సత్యము సాధ్యము, అహింస సాధనము.

సత్యం వల్ల ధర్మం పెరుగుతుంది. అహింస వల్ల విశ్వప్రేమ కలుగుతుంది.

మౌనం ఒక్కొక్కప్పుడు మాట కంటె అధిక మాటకారి అవుతుంది.

అవసరం కంటె అధికంగా వస్తువులను ఉపయోగించడం దొంగతనమే.

ఏ వస్తువు లక్షల మందికి లభ్యం కాదో, ఆ వస్తువును మనం స్వీకరించకూడదు.

నిర్భయత్వం ఆధ్యాత్మికతకు మొదటి షరతు.

నాలుకను జయించితే అన్ని వస్తువులను జయించినట్లే.

శుద్ధమైన హృదయం నుంచి వెల్వడిన వాక్కు వ్యర్థం కాదు.

—తుర్లపాటి శంభయ్యాచార్య

# ఆ తోటకు వసంతం రాదు.

తెలుగు కథాసమితి న్యూజెర్సీ 1988 ఉగాది మినీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

"పట్టుకోండి... పట్టుకోండి"

కలవరంతో కూడిన సుమిత్ర ఆర్తనాదం వినిపించింది. నా అందమైన కల అంతర్ధానమయింది. కరెంటు పోయినప్పటి టి.వి. సీరియల్‌లా... నీళ్లు ఒలికి తడిసి పోయిన అసంపూర్ణ వర్ణచిత్రంలా... ఉలిక్కిపడి లేచాను. చాలా రాత్రుల లాగే - కరెంటు లేదు. అందుబాటులో ఉన్న టార్చిలైటు తీసుకొని టైము చూశాను. పన్నెండున్నర! గది తలుపులు తెరుచుకొని బయటకు పరిగెత్తాను. అప్పటికే నలుగురైదుగురు ఆడాళ్లు, ఇద్దరు ముగ్గురు మగాళ్లు చేరారు. వాకిట్లో రెండు హరికెన్ లైట్లు వెలుగుతున్నాయి.

"నా చేతికి దొరికినోడే - గిజాయించుకొని పోయాడు" పక్కింటి ముసలాయన గవర్రాజు ఆవేశ పడుతున్నాడు.

"ఏం జరిగింది? దొంగలు పడ్డారా?" నాకంతా అయోమయంగా ఉంది.

నా ప్రశ్నకు వెంటనే ఎవరూ సమాధానం చెప్పలేదు. లోపల్నుంచి వెక్కిళ్లు వినిపిస్తున్నాయి.

"బయటి దొంగలు కాదు! ఆవిడ మొగుడే. మంగళ సూత్రం తెంచుకుని పారిపోయాడు"- నన్ను పక్కకు తీసుకెళ్ళి గవర్రాజు చెప్పాడు.

"వీధి చివరి వరకూ వెళ్లాను. అందకుండా దాటేశాడు!"

అప్పుడే వచ్చిన మరో యువకుడు వగరుస్తూ నిలబడ్డాడు.

ఈ హడావుడికి జనం వచ్చి చేరుతున్నారు... సుమిత్ర పట్ల సానుభూతి చూపిస్తున్నారు. అంతకు మించి ఏమీ చేయలేని నిస్సహాయమైన స్థితి...

"మాష్టారూ, పోలీసు కంప్లయింటు ఇవ్వడం మంచిది కదా! ఆమె వద్దంటోంది" నన్ను ఉద్దేశించి గవర్రాజు అన్నాడు.

"ఇంతకీ చలపతిగారు లేరా?"

"ఉన్నారు. పెళ్లాం, మొగుడు కూడా బయటకు రాలేదు. ఆళ్లు పట్టించుకుంటే ఈడిలా ఎందుకు పేట్రేగుతాడు? పరాయోళ్లకున్న జాలి కూడా ఆళ్లకి లేదు - ఛీ! ఛీ! ఏం మనుషులు?" కడుపు మండిన గవర్రాజు భార్య చిన్నమ్మ బహిరంగంగానే సుమిత్ర అత్తమామలను తిడుతోంది.

"వాళ్లకు మెలకువ రాలేదేమో! ఎవరైనా లేపారా?"

"మాష్టారూ, మీ చాదస్తం గానీ మనందర్నీ లేపితేనే వచ్చామా? ఇంత హడావుడి జరుగుతున్నా లేచి రాలేదంటే అర్థం కావడం లేదు! ఆ సుమిత్రే ఒప్పుకుంటే వాళ్లు కూడా కుమ్మక్కయ్యారని ముగ్గురి మీద కేసు పెట్టాలి" గవర్రాజు కూడా ఆవేశ పడుతున్నాడు.

"గవర్రాజు గారూ! ఇది సున్నితమైన కుటుంబ సమస్య. మధ్యలో మనం కంగారు పడ్డం మంచిది కాదు!"

గవర్రాజు దంపతుల్ని శాంత పరిచి, నేనే వెళ్లి చలపతి గారి తలుపు తట్టాను.

కేకలేశాను. చివరికి ముసలావిడ వచ్చి తలుపు తీసి, "మాష్టారు, ఆయనకు ఒంట్లో బాగాలేదు. పొద్దుట మాట్లాడండి" అని నా సమాధానం కోసం ఎదురు చూడకుండా తలుపు వేసేసుకొంది.

"మేం చెప్పలేదూ! అంతా నాటకం. కొడుక్కి తగ్గ తల్లీ తండ్రీ. కటికోళ్లు" జరిగింది విని అక్కడ ఉన్న వాళ్లంతా సుమిత్ర అత్తమామలను తిట్టి పోశారు.

"సర్లెండి! ఉదయం చలపతి గారితో మాట్లాడిన తరువాత ఏం చేయాలో నిర్ణయిద్దాం. ఈ జాగారమెందుకు? పోయి పడుకుందాం!"

నా ప్రతిపాదన కంగీకరించి, జనం ఒక్కొక్కరు వెళ్లి పోయారు. గవర్రాజు భార్య సుమిత్రనోదార్చి, తోడుగా పడుకొంది.

నాకు మాత్రం ఆ రాత్రి చాలా సేపు నిద్ర పట్టలేదు... నా ఆలోచనలు సుమిత్ర చుట్టూ తిరుగుతున్నాయి. నేను ఈ ఊరొచ్చి రెణ్ణెల్లు కావస్తోంది. పదేళ్లుగా సొంత ఊళ్లో ఉద్యోగం చేసుకొంటూ, కడుపులో నీళ్లు కదలకుండా ఉన్న నాకు ఈ బదిలీ వచ్చి అవస్థ పెట్టింది. మా ఆవిడ 'ఏ ఊరయితేనేం, వెళ్దాం' అని తయారయినా, మా నాన్నగారు, 'ఫ్యామిలీ పెట్టడం ఎందుకురా ఖర్చు? డెబ్బై కిలోమీటర్ల దూరమేగా! వారం వారం వస్తుందువుగాని' అని నచ్చజెప్పి, ఒంటరిగా ఉండటానికొప్పించారు.

ఊళ్లో అద్దె ఇళ్ల కోసం గాలిస్తుంటే చలపతి గారిల్లు బావుందనిపించింది. ఆ ఇంట్లో రెండు భాగాలున్నాయి. ముందు రీ మోడల్ చేసిన డాబా! వెనుక పెంకుటిల్లు. డాబా పోర్షనులో సుమిత్ర అయిదేళ్ల కూతురు ఉంటున్నారు. భర్త రాజారావు ఎప్పుడో గాని ఇంటికి రాడని ఆ పోర్షన్‌లోని వీధి గదిలో చేరిన తరువాతే అర్థమయింది. వెనుక అత్తా, మావా ఉంటున్నా ఆమెకు తోడు లేని ఆ ఇంట్లో నాలాంటి పెళ్లయిన ఒంటరి గాడికి చోటివ్వడం ఆశ్చర్యమేననిపించింది. అది బహుశా నా వృత్తి మీది గౌరవం వల్ల అనుకున్నాను.

రెణ్ణెల్లుగా సుమిత్ర తత్వం నాకు అర్థం కావడం లేదు. పల్లెల్లో సాధారణంగా ఉండే కలుపుగోలుతనం, మర్యాద ఆమెలో లేవు. ఊరు నుంచి వేళకాని వేళ వచ్చినా మంచినీళ్లు కావాలా అనిగాని, మజ్జిగ కావాలా అని గాని ఎప్పుడూ అడిగి ఎరగదు. సుమిత్రది మనస్సును గిలిగింతలు పెట్టే అందమే! ఆమెను ఎప్పుడో ఎక్కడో చూసిన జ్ఞాపకం. కాని గుర్తుకు రావడం లేదు. అడుగుదామంటే ఎప్పుడూ మాట్లాడిన పాపాన లేదు. కాని అప్పుడప్పుడు చదువుకోవడానికేమైనా పుస్తకాలు ఇమ్మని మాట్లాడితే కస్సుమంటుందేమోననేలా ప్రవర్తిస్తుంది. అలాంటి అందమైన భార్యను ఆ రాజారావు ఎందుకు విడిచిపెట్టి ఉంటున్నాడు? అతనికి లేని వ్యసనం లేదట! పట్నంలో ఎవరో ఉంపుడు కత్తె కూడా...

నేను ఆ గదిలో చేరిన తరువాత అతను రెండు సార్లే కనిపించాడు. మొదటి సారి వెళ్లిన మూడు వారాలకు! రెండవసారి నిన్న చీకటి పడుతుండగా... కరెంటు లేక ఉక్క పెడుతుంటే ఆరుబయట కుర్చీలో చేరబడి వుండగా వచ్చి పలకరించాడు. ఏవైనా అప్పు అడుగుతాడేమోనని భయపడ్డాను. కాని చాలా ఆత్మాభిమానం కలవాడిలా కనిపించాడు.

రాకరాక వచ్చిన భర్త...ఆ రాత్రి సుమిత్ర ఆనందాన్ని ఊహించుకొంటూపడుకొన్నాను. ఆ ఊహల ఉయ్యాల మీద నా మాధురి కలలోకొచ్చి కవ్విస్తుండగా... అంతలో సుమిత్ర ఆర్తనాదం!

తెల్లవారు ఝామున నిద్రపట్టిన నేను తలుపు తట్టిన చప్పుడుకు బద్ధకంగా లేచాను. చలపతిగారు!

ఆయన చాలా సేపు మాట్లాడారు.

ఆయన కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందని బయటకు రాలేదట. కొడుకును తను వచ్చి పట్టుకొని ఆపితే మాత్రం మరోనాడు ఆ మాంగల్యాన్ని పట్టుకుపోలేడా అని ఆయన ప్రశ్న! అందువల్ల భార్య భర్తను ఆకట్టుకోవాలి గానీ వీధిలో పెట్టి ప్రయోజనం లేదట. సుమిత్రకు చదువు లేని రాజారావంటే ఇష్టం లేదట. అందుకే అతనుమరింత దూరమవుతున్నాడట. రాజారావు ఆస్తికి ఆశపడి సుమిత్ర తండ్రి, కూతురి గొంతు కోశాడట. ఆమె అతనితో సుఖపడ లేక పోతోంది. అతణ్ణి సుఖపెట్టలేక పోతోంది. ఇంతకూ సుమిత్ర పరాయి పిల్లకాదట. తన మేన కోడలేనట! ఆ మాంగల్యం కొడుకు ఎక్కడ తాకట్టు పెట్టాడో తెలుసుకొని విడిపించి తెస్తాడట - పెద్దగా చదువుకోక పోయినా చలపతి విశ్లేషణ, పరిష్కారం నాకు నచ్చాయి. ఇంతలో గుమ్మంలో చప్పుడయితే చూశాను -

చేతి సంచితో నాన్నగారు!

నేను ఆశ్చర్యపడుతూ ఏవేవో అడుగుతోంటే - ఆయన అడిగిన మొదటి ప్రశ్న...

"మీ యింటివాళ్ల కోడలు నీకిస్తానన్న మాచవరం మాధవయ్య గారమ్మాయి కదరా" అని

అవును-అప్పుడు గుర్తుకొచ్చింది! నేను పదేళ్ల క్రితం పెళ్లి చూపుల్లో మొదటి సారి సుమిత్రను చూశాను. అమ్మాయి నాకు నచ్చింది. నేనంటే తను చాలా మక్కువ చూపిస్తోందని మధ్యవర్తుల ద్వారా తెలిసింది. కానీ మా పెళ్లి కాలేదు - కారణం మా ఆస్తి మాధవయ్య గారికి నచ్చలేదు, ఆయన డబ్బు మనిషి!

సుమిత్ర ఇప్పటికి నాకు అర్థమయింది. అప్పుడు నచ్చిన నాతో బతుకును పంచుకుంటాననని గానీ, ఇప్పుడు నచ్చని భర్తతో తెంచుకుంటాననని

గానీ బహిరంగంగా చెప్పలేని మనసు

మాత్రమే ఉన్న నోరులేని

సగటు స్త్రీ ఆమె!

పైడిపాల

FESTIVALS OF 1989 — 1989లో పండుగలు

| | | | |
|---|---|---|---|
| Jan. | 13 | Bhogi | భోగి |
| | 14 | Sankranthi | సంక్రాంతి |
| | 15 | Kanuma | కనుమ |
| Jan | 26 | Republic Day | రిపబ్లిక్ డే |
| Feb | 10 | Vasant Panchami | వసంత పంచమి |
| Mar | 06 | Mahasivarathri | మహాశివరాత్రి |
| | 21 | Holi | హోలీ పండుగ |
| Apr | 07 | Ugadi | ఉగాది |
| | 14 | Sriramanavami | శ్రీరామనవమి |
| Aug | 15 | Independence | స్వాతంత్ర్యదినం |
| | 24 | Krishnashtami | కృష్ణాష్టమి |
| Sep | 04 | Vinayakachaviti | వినాయకచవితి |
| Oct | 09 | Maharnavami | మహర్నవమి |
| | 10 | Vijayadasami | విజయదశమి |
| | 27 | Narakachaturdasi | నరకచతుర్దశి |
| | 28 | Deepavali | దీపావళి |
| Dec | 22 | VaikuntaEkadasi | వైకుంఠ ఏకాదశి |

## సప్తమ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము

16219 LARKFIELD DR. HOUSTON, TX 77059

"మధురవాణి"

సప్తమ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనం సందర్భంగా వెలువడే ప్రత్యేక సంచిక మన "మధురవాణి". పేరుకు తగ్గట్టుగా ఎంతో మృదు మధుర గానం, చక్కటి తెలుగు రూపంతోనూ అందరినీ ఆకర్షిస్తామని ఎంతో ఉత్సాహంగా ఉవ్విళ్లూరుతోంది. ఈ 'ప్రేమలేఖ' మీ రచనలకి ఆహ్వానం. రచనలు తెలుగులో కానీ, ఇంగ్లీషులో కానీ ఉండవచ్చును. కథలు, గేయాలు, వ్యాసాలు, హాస్యచిత్రాలు వగైరాలను ఆహ్వానిస్తున్నాం. తెలుగు చరిత్ర, భాష, నృత్యం, కవిత్వం, కళలు, రాజకీయాలు, సినిమాలు, అమెరికాలో తెలుగువారి జీవితం ప్రతిబింబించే రచనలు కావాలి. సమ్మేళనం ముఖ్యోద్దేశ్యం: "ఐకమత్యమే మహాబలం". రచనలు చేరవలసిన తేదీ: జనవరి 15, 1989 పై చిరునామాకు గానీ, 3918 Greencrest DR. Houston, Tx 77082 పంపండి. — మధురవాణిలో ప్రచురణార్థం వాణిజ్యప్రకటనలు అనేకం కావాలి. ఇందులో మీ సహాయాన్నర్థిస్తున్నాం.

వివరాలకు నన్ను పిలవండి: వంగూరి చిట్టెన్ రాజు, (713) 493-9054. or (713) 666-1073 (OFFICE)

---

Committees:
Panel Discussions & Seminars: Sita Mutyala (713) 530-7840
Cultural: Mrs. Ratna Kumar: (713) 721-6274
Youth: Bellary Saymasundaram: (713) 496-7383
Alumni: Sita Mutyala (713) 530-7840
Ananthapur Engg. Coll. Ramamohan Yarata (713) 578-7597
Venugopala R. Kalapatapu (713) 492-8477
Arts, Crafts & Hobbies: M. Jithender Reddy (713) 879-6839

FOR FURTHER INFO: U. JANARDHANA REDDY: (713) 488-6367

# REGISTRATION & DONATION FORM

## SEVENTH NORTH AMERICA TELUGU CONFERENCE

(Non-Profit Organization)

July 1-2, 1989
Central Campus, University of Houston

NAME: ______________________
Last First

SPOUSE: ______________________
First Name

CHILDREN: Number __________ Ages __________

ADDRESS: ______________________
No. Street

______________________
City

PHONE: ______________________
Code Number

ALUMNI: ______________________
Self Spouse

### REGISTRATION CATEGORY

| | |
|---|---|
| *Grand Benefactor | $1,000 |
| *Benefactor | $500 |
| *Grand Patron | $300 |
| *Patron | $200 |

*Includes Registration for Family

Registration:
Early: Before April 15th 1989
$125 / Family $65 / Single
Late: After April 15th 1989
$150 / Family $75 / Single
Student: $25

Amount enclosed: $ ______________

Please make check payable to:
**'The Seventh North America Telugu Conference'**
and mail to:
16219 Lark Field Dr.
Houston, Texas 77059

---

K.V.R.

ANSWER TO LAST MONTH'S "QUESTION OF THE MONTH"

Q : In spring, all plants come to 'life'. Which is the first one to blossom ?

A : Daffodils with yellow flowers.

QUESTION OF THE MONTH

Q : Which city/town is considered to be exactly on Equator in the world?

Answer in next month's issue.

# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


శ్రీరంగనాథ శఠగోప యతీంద్ర దృష్టం
లక్ష్మీ నృసింహ శఠజిత్ కరుణైక పాత్రం
శ్రీరంగ వర రఘురాట్ శఠగోప హృదయమ్
వేదాంత దేశిక యతీంద్రమ్ అహం ప్రపద్యే.

## GITA DISCOURSES BY PANDIT VENKAT KANUMALLA.

A series of **TEN** lectures will be delivered on the following SUNDAYS, 2 - 5 P.M.. All are cordiately invited to attend. For particulars: please call: (914) 624-8393, (914) 947-5758 or (914) 354-1687.

| | |
|---|---|
| 12/4/88 | Uma & V. SubbaRao's residence (201) 337-6283 |
| 12/18/88 | Lakshmi & P.S. Rao's residence (914) 624-8393 |
| 01/08/89 | Lakshmi & K. Bapineedu's residence (201) 337-2078 |
| 01/22/89 | Rani & V. Ranga Rao's residence (914) 634-0620 |
| 02/05/89 | Kalpana & V.R. Alluri's residence (201) 592-0526 |
| 02/19/89 | Subhashini & B.S. Reddy's residence (914) 357-5724 |
| 03/05/89 | Prasuna & Janardhanareddy's residence (201) 947-5758 |
| 03/19/89 | Aruna & T. Bharati's residence (914) 623-0345 |
| 04/02/89 | Simantini & Seetharamaiah's resi. (201) 445-8254 |
| 04/09/89 | Radhika & Ramulu Nagubandi's resi. (914) 634-4004 |

**Please inform the hosts about your participation a week in advance.**

## THE TELUGU FINE ARTS SOCIETY, Inc.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM

19___ ( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________ LAST FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________ LAST FIRST

CHILDREN/ DATE OF BIRTH ___________ ___________

ADDRESS: ______________________ NO./STREET/APT.NO.

______________________ CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ___________ MEMBER'S ___________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS C/O RAMAKRISHNA CHALIKONDA, 1650 OHIO AVE NORTH BRUNSWICK, NJ 08902. (201) 937-6991

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society. The Mailing is done through THIRD CLASS MAIL and it normally takes between one and three weeks to reach the members. First Class Mail is expensive costing about $0.85 per issue. The Post Office will not redirect the third class mail unless specific instructions are given to the mail-person. When the issue is returned to us, TFAS will be charged about $0.60 for every such returned issue. **Therefore it imperative on the partof the members to send in their CHANGES IN THE ADDRESS AS SOON AS IT IS AVAILABLE. The printing and publication of the magazine has also become expensive and as such we request you to send in the membership fees right away. TELUGU JYOTHI IS THE ONLY TELUGU MAGAZINE PUBLISHED IN THE UNITED STATES AND DISTRIBUTED NATIONALLY TO ALL MEMBERS.**

Change in Address:
Name: ______________________
Address: ______________________
City, State, Zip: ______________________



# 'రా మాయన్'

గ్రగర్ రామాయణం'' చిత్ర నిర్మాణ చివరి దశ మహా జోరుగా సాగుతోంది. సాగుతోంది మరి!...

ఎర్ర మేఘ శ్యాముడైన రాముడు, పీలగొంతు రావణుడు – పై కొకడు, క్రింది కొకడు వీర విహారంగా బాణాలేసుకుంటున్నారు.

ఆ బాణాలు తమకెక్కడ తగుల్తాయోనని ''టెక్నిషియన్స్'',''బోయిస్'' నానా అవస్థా పడుతున్నారు. కెమెరా వైపుగానీ, డైరెక్టర్‌గారి వైపుగానీ పొరపాటునైనా సరే బాణం ప్రయాణం చేస్తే, – తాము హాస్పిటల్‌కి ప్రయాణం చెయ్యాల్సి వుంటుందని రామరావణులిద్దరికీ తెలుసు. డైరెక్టర్ మాయానంద్ గారు అతి డిసిప్లినేరియన్!

ఈ సీన్‌లోనే రాముడు బ్రహ్మాండం బద్దలయ్యేట్టు బాణం వెయ్యాలి. రావణుడి కడుపులోని అమృత భాండం బద్దలవ్వాలి. భాండం బద్దలై అమృతం కడుపులో ఒలికినా సరే రావణుడు మరణిస్తాడు. ఆ ట్రిక్ ఫోటోగ్రఫీ – ఆ చిత్రీకరణ – అదంతా వేరే నిర్మాణం...... కట్!

వేరే షాట్ మొదలైంది.

'రామా!' అంటూ రావణాసురుడు ఆనందంగా వేలబడ్డాడు.

రాముడు ఎందుకో చాలా బాధపడ్డాడు.

వేలబడ్డ రావణుడు, రాముణ్ణి దగ్గరగా రమ్మని సైగ చేసి పిలిచాడు. దగ్గరి కెళ్తే చటుక్కున చురకత్తెట్టి పొడుస్తాడేమోనని – జాగ్రత్తగా వెళ్ళాడు రాముడు. చిద్విలాసంగా నవ్వుతూ నుంచున్నాడు.

రావణాసురుడు పెద్ద ''స్పీచ్'' మొదలు పెట్టాడు–

''రామా! నువ్వు విష్ణువువని, నీ సీత లక్ష్మి అనీ నాకు తెలుసు. మరో విషయం చెప్తాను. ఆశ్చర్యపోకు. నేను ఎత్తుకొచ్చిన సీత ఛాయా సీత అన్న విషయం కూడా నాకు తెలుసు. అసలు సీతని ఎత్తుకునే రాకపోదును. ఆ మహాపతివ్రతని తాకితే నేను భస్మమై పోనూ! అందుకనే ఈ ఛాయా సీత నెత్తుకొచ్చాను. ఈమె అయినా నన్ను వలచి వరించకపోతుందా అనుకున్నాను. ఈమె అసలు సీతకన్నా వంద రెట్లెక్కువ శోకిస్తూ అశోకవనంలో కూర్చుంది. నా ఖర్మ! ఈ ఛాయా సీత కోసం నువ్వెందుకంత ఏడ్చావో నా కర్థం కాలేదు. నీ సీతని నువ్వు అగ్నిలోంచి తిరిగి తీసుకుని నీ దారిన నువ్వు పోవచ్చు కదా! ఏది ఏమైనా నువ్వు గొప్ప నటుడివిలే! అంత గొప్ప నటుడివి, ఇంత దూరం అరణ్యం ఎందుకొచ్చావో అసలు అర్థం కావడం లేదు. అరణ్యానికి వచ్చినట్టు నటించకపోయావా?– అవ్వన్నీ నాకెందుకు? కొద్ది సేపట్లో చావబోతున్న వాడికి? ఇంత తులసి తీర్థం పొయ్యివాగొంతులో. నా కొడుకు లందర్నీ చంపించావు. నా ప్రియతమ తమ్ముడు కుంభకర్ణుణ్ణి చంపావు. విభీషణుణ్ణి తులసి తీర్థం పొయ్యేరా అని అడగడానికి నాకు మొహం చెల్లడం లేదు. ఆ పుణ్యం నువ్వే కట్టుకో'' అని ప్రాధేయ పడ్డాడు.

రాముడు చిరునవ్వు నవ్వుతూ ఆగ్నేయాస్త్రం సంధించాడు. భూమి చిల్లు పడింది. తులసి గంగ ఆకాశానికి ఎగజిమ్మింది. ఒకప్పుడు కడుపు చీల్చి పేగుల్తో రుద్రవీణ వాయించిన రావణాసురుడు – రాముడి బాణంతో కడుపు పగిలి – కడుపునిండా తులసి నీళ్ళు త్రాగి చివరి వాయువు వదిలాడు.

అగ్ని, భూమి, గంగ, ఆకాశం, వాయువు – పంచ భూతాలు రామ కథని ఆనందంగా గానం చెయ్య సాగాయి.

* * *

ఆ రాత్రి కడుపు పగిలేట్టు తిని తాగిన రామ రావణ పాత్రధారులతో డైరెక్టర్ మాయానంద్ ఇలా శలవిచ్చారు:

''ఓరి చెవులో పువ్వులూ! వాల్మీకి ఏం రాశాడన్నది ఎవరికీ తెలీదు. అయినా వాల్మీకి రాసినట్టు తీశామనుకో! మనకసలు రామాయణం తెలీదనుకుంటారు ప్రజానీకం. అదీ గాక – ప్రపంచంలో మూడు వందల ప్రసిద్ధమైన రామాయణాలున్నాయి. అవి కాక ప్రతి భాషలో మరో మూడు మూడు వందల రామాయణాలున్నాయి. ఎవరికి తోచిన కల్పనలు వాళ్ళు చేసేశారు. మనం అన్నీ కలిపి మసాలా చేసేశాం అనుకో. మన రామాయణం సూపర్ హిట్!! మరో విషయం! ఇంగ్లీషు సినిమాల్లో ఓ ముద్దూ, ఓ గుద్దూ ఎంత కామనో – మన సినిమాల్లో – ఓ రేపూ, ఓ డూపూ, ఓ సెంటిమెంటూ అంత కామన్! అది ప్రేమాయణమైనా సరే, రామాయణమైనా సరే! ఇదే ఫార్ములా! జాగ్రత్త!!!''

పూలు పుయ్యని మేడి చెట్టు సరాసరి కాయలు కాచేసి, పండిపోయింది

–విశ్వనాథ పావనిశాస్త్రి


CHAND PALACE

FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES

Prepared With Mild, Medium Or Hot Spices

Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

539-7433

79 Washington Street, Morristown

(Route 24 West)

Enjoy Our Special Buffet Lunch

Wednesday & Friday

[redacted]

BRING YOUR OWN WINE

$6.00 OFF

ANY DINNER CHECK For 2 Or More People

With Coupon - Limit 1 Per Table

Not To Be Combined With Any Other Offers

Expires 1988

$3.00 OFF

ANY LUNCHEON CHECK ($10.00 And Up)

Excluding Buffet

With Coupon - Limit 1 Per Table

Not To Be Combined With Any Other Offers

Expires 1988

$3.00 OFF

ANY TAKE-OUT ORDER ($10.00 And Up)

With Coupon - Limit 1 Per Table

Not To Be Combined With Any Other Offers

Expires 1988

1. Yes, there are! There are some wild sheep on the uninhabitated St Kilda Is. off the west coast of Scotland.
2. The quality depends on the age and the physical condition of the animal and the climate in which it lives. Young healthy sheep in cold climates produce the best wool. Low quality wool comes from dead or diseased ones.
3. Wool processing mainly 4 steps; First is shearing-with power shears, the experts can clip 200 or more animals per day. Second, is grading and sorting - removing any stained or damaged ones and then sorting out. Wool fibres are judged by their strength, fineness, length, waviness and color Third step, is making the yarn, after the wool is cleaned and dried and then carding is done. Carding involves passing the wool through rollers that have thin wire teeth, which untangle the fires and by furthur prcessing, woolen yarns are made(fuzzy and bulky). Worsting makes them smooth.
4. On electron microscope, wool appears as pinecones. These




sharp scales can irritate some sensitives skins - get itchy !
5. The fleece of sheep is covered by yolk which consists of wool grease and dried perspiration.Yolk protects sheep from rain and keeps the fleece fro matting. Grease is secreted by sebaceous glands and consists of lanolin which is used in many cosmetics. because it is easily absorbed by skin.
6. Researchers in Australia have developed a method - an injection of a biological compound which weakens the fibre at the base, without causing it to fall out. Tufts of wool can now be plucked by hand or machine easily!
7. Wool has good elastic recovery giving it a springiness that makes clothes wrinkle resistant when dry; 150 yds of wool yarn is used in an official baseball! Wool can be bent 20,000 times without breaking (silk 1,800) and rayon after 75). Wool is naturally flame resistant, outer layers smolder to protect the inner layers. The surface of wool is water resistant; its interior highly absorbant. In fact wool is the most hydrophilic of all natural fibres absorbing as much as 30% (cotton 8%, synthetics 5%)
8. Wool like other natural fibres, is biodegradable - but no one knows how many centuries it takes for such, as evidenced by finding woolen clothes in archeological digs. The larvae of clothes moths and carpet beetles eat keratin which is the principal protein the wool.
9. Air trapped between fibres of the wool give its insulating quality.
10. Australian sheep breeders found so. Originally intended to protect them from cold weather during the first six weeks after shearing, coats worn by sheep do also protect against hot weather, from flies and their eggs against discoloration of fleece, plus good and soft wool and better milk.
11. Yes. That is why it is used for creating sound proof barriers.
12. Basically fine and coarse,but most authorities put in 'medium' type also.
13. Australian Marino sheep give the world's finest; other fine varieties come from yak. Guanaco, cashere goats, and angora rabbits. Medium wool comes from cashgora goats, Hampshire Down goats, camels; while coarse wool comes from Llamas, Lincoln goats, Romney sheep, Scotland goats.
14. Felting is a process of adding water to the wool and beating it up and compressing the same into the shape that is required. Felting compacts wool making it less permeable, warmer, sturdier, and more water resistant useful to make winter boots, hats, tips for pens and wheels for polishing
15. From Marino sheep and from Cashmere goats.
16. Australia, Russia, Canada and England.
17. Japan ! Most other countries import the woolen clothes or felt.
18. Wool mixes with other natural and synthetic fibres well. Flannel (50% cotton), Shetland (20% cotton) and tweed (30% cotton and polyster).Worste yarns are used in gabardine (with silk) Sharkskin (with silk and polyster
19 yes. 'Mistures are not allowed. 20. 5th C B.C. carpet in Pazyryk Siberia

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ 14 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**